ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 16, ఆగష్టు 2024 16 పేజీలు



# మాట ఇచ్చాం పూర్తి చేశాం



రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత మాదే

రూ.31వేల కోట్లతో రుణమాఫీ దేశంలోనే ఒక చరిత్ర

హరీష్‌రావ్,రాజీనామా చేస్తవా, ముక్కు నేలకు రాస్తవా...?

ఖమ్మం జిల్లా వైరా బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్, హరిష్‌రావు సిద్ధమా...?

టైమ్, ప్లేస్ మీరే చెప్పండన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రీ డిజైన్ పేరుతో అవినీతి చేయడమే మీ మానస పుత్రికలని విమర్శ



వివరాలు 2 లో..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

హరీష్‌రావు మీది సిగ్గులేని జాతి.... మీకు చీము, నెత్తురు, సిగ్గు లజ్జ ఉంటే తక్షణమే రాజీనామా చేయాలని అమర వీరుల స్థూపం వద్దకు వచ్చ ముక్కు నెలకు రాసి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పంటూ లేకపోతే మీ మామకు మాదిరిగానే సిగ్గు లేకపోతే ఏట్లో దూకి చావు అంటూ బీఆర్ఎస్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రుణ అమలు, సీతరామ ప్రాజెక్టుల పంప్ హౌస్‌ల ప్రారంభం, ఏన్కూర్ లింక్ కెనాల్ ప్రారంభం ఖమ్మం జిల్లా వైరాలో గురువారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజునే 2లక్షల రుణమాఫీ చేసి సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రూ.31కోట్ల నిధులను విడుదల చేసి, రైతులను రుణ విముక్తులను చేసిన కాంగ్రెస్ పార్టీదే అని ఆయన పేర్కొన్నారు. మీరు బిల్లా రంగాల్లా తిరుగుతూ మీ మామ వలే మోసపు మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు.

## కేసీఆర్, హరీష్‌రావులకు చిత్తశుద్ధి లేదు...



8 లో..

- గోదావరి నీళ్లు చల్లుకోండి... బుద్ధొస్తుందేమో!
- కమీషన్ బాగోతం బయటపడుతుందనే కేసీఆర్ డీపీఆర్ ఇవ్వలేదు
- చిల్లర మాటలతో చేసే రాజకీయాలకు విలువ లేదు
- నాగార్జున సాగర్ నీళ్లు రాని పక్షంలో గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టుకు నీరు
- రీ డిజైన్ల పేరుతో కోట్లు దండుకున్నారు
- నీళ్లివ్వాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అడుగుతున్నరు
- గోదావరి నీళ్లు మేం చల్లుకోలేదు... గోదావరి తల్లే మమ్మల్ని ఆశీర్వదించింది
- డిపాజిట్లు కూడా రాకుండా ఓడిపోయినా కానీ బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రావడం లేదు
- సీతారామా ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

కొత్తగూడెం, ప్రభాతవార్త:

శ్రీరామచంద్రుడి పాదాల చెంతన ప్రవహిస్తున్న పవిత్ర గోదావరి నీళ్లను ఓ సీసాలో నింపి కేసీఆర్, హరీష్‌రావులకు పంపించాలని, ఈ నీళ్లు చల్లుకున్న తర్వాత అయినా వాళ్లకు బుద్ధి వస్తుందేమోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సీతారామా ప్రాజెక్టు విషయంలో 90 శాతం పనులు తామే పూర్తి చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకుల్లారా... ఎక్కడ చేశారో... ఏం చేశారో చూపించండి అంటూ సీఎం సవాల్ విసిరారు.

భద్రాచలంలో రెపరెపలాడిన

## మువ్వన్నెల జెండా



16లో...

ఐటిడిఏలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పట్టణంలో పలు చోట్ల జాతీయ పతాకావిష్కరణ

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఐటిడిఏలో స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. జాతీయ ఉద్యమాన్ని, స్వాతంత్ర్య పోరాటాన్ని వీరుల త్యాగాలను గుర్తు చేశారు.

# మాట ఇచ్చాం పూర్తి చేశాం

(మొదటి పేజీ తరువాయి..)

బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేకమైందని బిజేపికి 8 ఎంపీ సీట్లు గెలిపిస్తే రాష్ట్రానికి ఒక్క పైసా ఇవ్వలేదని ఈ రెండు పార్టీలను మధ్యలో పెట్టి బంగాళాఖాతంలో కలపాలని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 8నెలలు దాటకముందే రూ.2లక్షల రుణమాఫీ అమలు చేశాం. రూ.31వేల కోట్లతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోప రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం 27 రోజుల్లో రూ.18వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసిన ఏకైక ప్రభుత్వం మాదన్నారు. గిట్టుబాటు ధర అడిగితే ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు బేడిలు వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ రైతులకు రుణమాఫీ చేసి రైతులను రాజులను చేసింది కాంగ్రెస్ పార్టీ. బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు అబద్దాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లిస్తే, పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చినా 7 చోట్ల డిపాజిట్ పోయినా బిఆర్ఎస్ నాయకులకు బుద్ది మారలేదు. పార్టీ పుట్టినప్పటి నుంచి ఎప్పుడూ లేని దీ స్ధితికి బిఆర్ఎస్ రావడానికి కారణం ఆ పార్టీ నాయకులే అయినా ప్రజలు నిందించే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు.

తుక్కుగూడలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రతిక్షణం కష్టపడుతున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని ఎస్సీ, ఎస్టీలు కేసీఆర్ మోసం చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు భద్రాచలం కేంద్రంగా ఇచ్చిన హామీ ప్రకారమే ఇవాళ మూడు పంప్ హౌస్‌లను ప్రారంభించకున్నామని చెప్పారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకే కృష్ణా జలాలు రాని సమయంలో గోదావరి జలాలు ఉపయోగించుకునేలా లింక్ కెనాల్‌ను ప్రారంభించుకున్నామన్నారు. ఎన్ని వేల కోట్లు అవసరమైనా వరదలాగా నీళ్ల పారించి, రెండేళ్లలో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఏడు లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని స్పష్టం చేశారు. మున్నేరు నది మీద గ్రావిటీ ద్వారా 32 టీఎంసీల నీరు ఉపయోగించే అవకాశం ఉంది, సాంకేతిక నిపుణులతో చర్చించి గ్రావిటీ ద్వారా నీళ్లు తెచ్చి ఇచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి, డోర్నకల్ ప్రాంతానికి ఉపయోగపడే విధంగా 15టిఎంసీల రిజర్వాయర్ నిర్మిస్తామని అవసరమైన ప్రణాళికలు రచిస్తామన సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తమది మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వమన్నారు. హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున 4,50,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఏడాదిలోగా 65వేల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు వేసిందన్నారు.

ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్‌కు మిగిలింది గాడిద గుడ్డేనని రేవంత్‌రెడ్డి అన్నారు. అయినా బీఆర్ఎస్ తీరు మారలేదన్నారు. బావ, బామ్మర్దులు అబద్దాలు చెప్పుకుంటూ ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉంటే బీఆర్ఎస్‌ను సమూలంగా పెకిలించి బంగాళాఖాతంలో విసిరేసి బాధ్యత తాను తీసుకుంటానన్నారు. తెలంగాణలో బీజేపికి జాగా లేదని, కార్యకర్తలు అండగా ఉంటే బీజేపిని బొందపెట్టేది పెద్ద సమస్య కాదన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపికి ఎనిమిది సిట్లు ఇస్తే బడ్జెట్‌లో నరేంద్రమోడీ తెలంగాణ ౖజలకు గాడిద గుడ్డు ఇచ్చారన్నారు. రాష్ట్రం సస్యశ్యామలం కావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విసిరిన సవాల్‌తో నేను ఏకీభవిస్తున్నా.. వ్యవసాయ రంగం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలపై ఏ సెంటర్‌లోనైనా చర్చకు సిద్ధం.హరీష్, కేటీఆర్ ఎవరు వస్తారో రండి, అమర వీరుల స్థూపం వద్దనైనా చర్చకు సిద్దం. హరీష్‌రావు రాజీనామా చేయ్, సిద్దిపేట ఉప ఎన్నికల్లో నిన్ను ఓడించి తీరుతాం. అధికారంలో ఉన్నప్పుడు మీకు ప్రజల కష్టాల తెలియలేదు. అధికారం పోయాక మీ వాళ్లకు నొప్పి తెలుస్తుంది. బీఆర్ఎస్ అబద్దపు ప్రచారాలను నమ్మొద్దు. నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చే బాధ్యత నాది. రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత నాది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల,ఎస్ఎల్బీసీ టన్నెల్, సీతారామ సాగర్ ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత నాధి అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

### ప్రాజెక్టులపై చర్చకు బీఆర్ఎస్ సిద్దమా: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సవాల్

కాంగ్రెస్ హయంలో నిర్మించిన ప్రాజెక్టులు, బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టులపై బీఆర్ఎస్ చర్చకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సవాల్ చేశారు. మీ మానస పుత్రికలు అవినీతిమయం, మా ప్రాజెక్టులు ప్రజలపరం అని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రంలో ఏఏ ప్రాజెక్టులు ప్రారంభించాం, తక్కువ ఖర్చుతో ఏమి పూర్తి చేశాం, చర్చకు ఎక్కడైనా, ఎప్పుడైనా తాను, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చర్చకు సిద్దమని ప్రకటించారు. వైరాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సీతారామ గురించి హరీష్‌రావు, కేటీఆర్ సహా ఒకరిద్దరు ఇప్పుడు మాట్లాడుతున్నారు. అది మా మానస పుత్రిక అని టీఆర్ఎస్ వాళ్లు చెబుతున్నారు. సీతారామ మీ మానసపుత్రికే 2014కు ముందు కాంగ్రెస్ హాయంలో వైఎస్ ఖమ్మంజిల్లాకు నీళ్లివ్వాలని ఇందిరాసాగర్‌కు రుద్రంకోట దగ్గర పునాది వేశారు. రాజీవ్‌సాగర్‌కు దుమ్ముగూడెం దగ్గర పునాది వేశారు. ఈ రెండు ప్రాజెక్టులు రూపాంతరం చెంది సీతారామగా మారింది. బీఆర్ఎస్ ఇప్పుడు చెబుతున్న గొప్పలెంటో రాష్ట్ర ప్రజలకు చెబుతాం. కాంగ్రెస్ హాయంలో రాజీవ్‌సాగర్ దుమ్ముగూడెం రూ.1681కోట్లతో శాంక్షన్ చేసి, రూ.889 కోట్లు ఖర్చు చేశారు. రూ.792 కోట్లు మాత్రమే ఖర్చు మిగిలింది. ఇందిరాసాగర్‌కు శాంక్షన్ అమౌంట్ రూ.1824కోట్లు కాగా 2016 లో రూ.1088 కోట్లు ఖర్చు పెట్టారు. రూ.756 కోట్లు మాత్రమే బ్యాలెన్స్ ఉంది. ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ కలిపి ఈపిసి విధానంలో ఖర్చు పెట్టింది పోను మిగలిన అమౌంట్ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు ఇస్తే ఆ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలి. ఖర్చు పెరిగినా, తగ్గినా ప్రభుత్వానికి సంబంధం లేదు. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఈ రెండు ప్రాజెక్టులపై బ్యాలెన్స్ ఖర్చు పెట్టాల్సింది రూ.1548 కోట్లు మాత్రమే. అంటే మొదటి సంవత్సరంలోనే రూ.1500 కోట్లు ఆనాటి ప్రభుత్వం విడుదల చేసి ఉంటే 4లక్షల ఎకరాలకు 2014 నుంచి ఈనాటి వరు నీళ్లందేవి.డబ్బుల కోసం కక్కుర్తిపడి ఈ జిల్లాకు నీళ్లు రావొద్దని, ఇతర దుర్మార్గ ఆలోచనలతో ప్రాజెక్టు ఖర్చు రూ.23వేల కోట్లకు పెంచింది మీరు కాదా. ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ రెండు కలిపి రూ.1548 కోట్లు, 4లక్షల ఎకరాలకు నీళులన ఇచ్చేది అయితే దాన్ని రీ డిజైన్ చేసి రూ.23వేల కోట్లకు పెంచారు. బీఆర్ఎస్ హయాంలో రూ.8వేల కోట్లు ఖర్చు పెట్టారు. అయినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లుఇవ్వలేదు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్ తీయలేదు. మెయిన్ కెనాల్ 114 కిలోమీటర్లు నడవాల్సి కాల్వలు పూర్తికాలేదు. మరి డబ్బులన్నీ ఎటుపోయాయి? ఒక్క గోదావరి నది మీదనే దాదాపు రూ.22వేల కోట్లు అప్పనంగా పెంచి డబ్బులు తిన్న మీ మానస పుత్రిక సీతారామప్రాజక్టు అని భట్టి విక్రమార్క తీవ్ర విమర్శలు చేశారు. ఇక ప్రాణిహిత, చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ హయంలో రూ.38వేల కోట్లు ప్రాజెక్టులో రూ.10వేల కోట్లు ఖర్చు చేశారని, ఇంకా రూ.28వేల కోటులన ఖర్చు చేస్తే ప్రాజెక్టు పూర్తయి 17లక్షల ఎకరాలకు నీళ్లొచ్చేవని భట్టి చెప్పారు. తాగునీటికి, పరిశ్రమలకు, హైద్రాబాద్‌కు నీళ్లొచ్చేవని అన్నారు. మొత్తం రెండు ప్రాజెక్టులకు కలిపి రూ.30వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఇప్పటికే 21లక్షల 50వేల ఎకరాలకు తెలంగాణలో నీళ్లు పారుతూ ఉండేవి. అక్కడ లక్షా 25వేల కోట్లకు ప్రాణహిత చేవేళ్ల అంచనాలు పెంచారు. రెండు ప్రాజెక్టుల మీద దాదాపు లక్షా 50వేల కోట్లకు అంచనాలు పెంచి, అందులో రూ.లక్షా పాతికవేల కోట్లు దోపిడి చేసిన మానస పుత్రికలు మీ ప్రాజెక్టులు అలా దోపిడికి గురి కావొద్దని మేం భావించాం. ప్రాజెక్టులు పూర్తి కాకపోయినా డబ్బులు దండిగా వస్తాయని పంపులు తీసుకొచ్చి మీరక్కడ పెడితే ఆ పంపులు చిలుముపట్టి పోకుండా ఉండాలని ఆలోచించి గోదావరి జలాలు వైరా రిజర్వాయర్‌లో అయినా పోయిద్దామని రాజీవ్ లింక్ కెనాల్ ఆలోచన చేశాం. కేవలం రూ.75కోట్లతో నీల్లను ఉపయోగించుకునే ఆలోచన చేశాం. ఇది కరెక్టా రూ.23వేల కోట్లకు అంచనాలు పెంచి ఒక్క ఎకరానికి నీళ్ళివ్వకుండా వదిలిసేనా మీరు కరెక్టా..? ప్రాజెక్టు మీద చర్చించడానికి మేం సిద్దమే. ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన హరీష్‌రావు గానీ, కేసీఆర్‌గానీ సిద్దమేనా..? మీ మానస పుత్రికలు అవినీతి మయం. మా ప్రాజెక్టులకు ప్రజలకు నీళ్లిచే కార్యక్రమం మీకు మాకు తేడా అది అని భట్టి అన్నారు. వైరా లింక్ కెనాల్‌కు భూములిచ్చిన ప్రతి ఎకరానికి డబ్బులిస్తామని ధైర్యం చెప్పారు. దేశంలోఏ ప్రభుత్వం కూడా రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పే ధైర్యం చేయలేదని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించి మరీ అమలు చేసిన ఘనత మా ప్రజా ప్రభుత్వనిదేనన్నారు. బీఆర్ఎస్ పాలనలో 2014 నుంచి 18 వరకు రూ.లక్ష రుణమాఫీ కూడా చేయలేక, నాలుగు దఫాలుగా చేస్తే వడ్డీలకే సరిపోయి అలసలు అలాగే మిగిలిపోయిందని అన్నారు.2018 నుంచి 23 వరకు మళ్లీ రుణమాఫీ చేస్తానని చెప్పిన ఆ పెద్ద మనిషి. ఐదేళ్లలో కూడా లక్ష రుణమాఫీ చేయలేక ఎన్నికల ముందు అరకొరగా చేసి చేతులు దులుపుకొని వెళ్లిపోయారని భట్టి విమర్శించారు. పదేళ్లలో లక్ష లోపు రుణమాఫీని కూడా సక్రమంగా చేయలేకపోయిన ఆ పెద్దమనిషి ఎక్కడ కేవలం 15రోజుల్లోఏ రూ.2లక్షల రుణమాఫీ వరకు చేస్తామని చెప్పి అమలు చేసి చూపిస్తున్న తమ ప్రభుత్వం ఎక్కడ అని భట్టి ప్రశ్నించారు. దేశ చరిత్రలో ఎవరూ వ్యవసాయ శాఖకు కేటాయించనన్ని నిధులు రూ.72వేల కోట్లు వ్యవసాయం, ఇతర అనుబంధ రంగాలకు కేటాయించినంది తమ ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పారు. ఇటీవల అమెరికా,కొరియాలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌రెడ్డి పర్యటించి రాష్ట్రానికి రూ.36వేల కోట్ల పెట్టుబడులను సాధించుకొని రాష్ట్రానికి తిరిగివచ్చారన్నారు. ఇటు వ్యవసాయం, అటు పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ది చేయడంతో పాటు ఉద్యోగం కల్పంచేందుకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ముందుకుపోతున్నామని భట్టి విక్రమార్క వివరించారు.

### రెండేళ్లలో సీతారామ పూర్తి చేస్తాం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సీతారామ ప్రాజెక్టులో మిగిలిన పనులను రెండేళ్లలో పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజవకవర్గాలకు గోదావరి నీళ్లిస్తామని రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు రావలన్నది దశాబ్దాల కల అని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్‌హయంలో 4లక్షల ఎకరాలకు నీరిచ్చేందుకు రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ మొదలు పెట్టి దాదాపు రూ.2వేల కోట్లు ఖర్చు చేప్త రీడిజైన్ పేరుతో అంచనాలు పెంచి బీఆర్ఎస్ మోసం చేసిందన్నారు. పదేళ్లుగా రూ.7500 కోట్లు ఖర్చు పెట్టి ఒక ఎకరం కూడా ఆయకట్టుకు బీఆర్ఎస్ నీరందించలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, జిల్లా మంత్రులు పొంగులేటి, తుమ్మల నిరంతర ఫాలో ఆప్ ద్వారా వారి సలహా మేరకు సీతారా లిఫ్ట్ ఇరిగేషన్‌ను ముందుకు తీసుకెళ్లామని వివరించారు. ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న ఇక్కడి ప్రజలకు తమ ప్రభుత్వం కృతజ్ఞతగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు తాము అధికారంలోకి వచ్చి, ఇక్కడ కూర్చున్నామంటే అది ఇక్కడి కార్యకర్తల కృషేనన్నారు. 77 ఏండ్ల చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా రూ.2లక్షల రుణమాఫీ జరగలేదని, ఇది దేశ చరిత్రలో నిలబడే విషయమని మంత్రి ఉత్తమ్ చెప్పారు. యూపిఏ ప్రభుత్వంలో దేశ వ్యాప్తంగా అందరికి రుణమాఫీ జరిగిందని ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ఒక్కసారి కూడా రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ లక్ష రుణమాఫీ అని ప్రకటించి ఐదేళ్లపాటు సాగదీసి రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వం రూ.2లక్షలోపు రుణమాఫీ చేసి, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని ఉత్తమ్ వివరించారు.

### మడమ తప్పకుండా రుణమాఫీ చేశాం. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీఇచ్చి ఆగస్టు 15నాటికి మడమ తిప్పకుండా రూ.2లక్షల రుణమాఫీ అమలు చేశారని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ స్విచ్ ఆన్ చేసేందుకు అవకాశం కల్పించినందుకు సీఎం, ఇతర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో 99శాతంతో 36 సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపించడమే కారణమన్నారు. వైఎస్ హయంలో ఎస్ఎల్బీసిని శాంక్షన్ చేసిన తర్వాత కుర్చి వేసుకొని పనులు చేయిస్తానని చెప్పిన పెద్ద మనిషి పదేళ్లు అధికారంలో ఉన్నా ప్రాజెక్టును పట్టించుకోలేదని కేసీఆర్‌ను విమర్శించారు. సీఎం రేవంత్, ఉత్తమ్ నాయకత్వంలో ఎన్ని కోట్లైనా సొరంగాన్ని పూర్తి చేసి, నల్గొండలో ఫ్లోరైడ్ భూతాన్ని శాశ్వతంగా రూపుమాపుతామని కోమటిరెడ్డి చెప్పారు.

### కుట్రలు, కుళ్లు, కుతంత్రాలతో కేసీఆర్ పదేళ్లలో చుక్క నీరివ్వలేదు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కాదని గత పదేళ్లు పరిపాలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని కుట్రలు, కుళ్లు, కుతంత్రాలు పన్నినా పదేళ్లలో ఖమ్మంజిల్లాకు చుక్కనీరు ఇవ్వలేదని రాష్ట్ర, రెవిన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టిన ప్రాజెక్టుని, మళ్లీ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులు మీదనే ప్రారంభించుకోవడం జిల్లా ప్రజలందరికి ఎంతో సంతోషదాయకమన్నారు. రైతును రాజును చేయాలని వరంగల్‌లో రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదన్నారు. గత ప్రభుత్వం ప్రజలపై రూ.7.18లక్షల కోట్ల భారాన్ని మిగిల్చిపోయిందని నెలవారీ జీతాలు కూడా ఇవ్వలేని పరిస్ధితిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని చేపట్టిందని గుర్తు చేశారు. అయినా వెనకడుగు వేయకుండా ఇచ్చిన ప్రతి హామీన నెరవేర్చుతున్నామని అన్నారు. ఎన్ని ఇబ్బందులు, ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలకు అండగా ప్రభుత్వం ప్రభుత్వానికి అండగా ప్రజలు ఉన్నారని పొంగులేటి చెప్పారు.

### రుణమాఫీ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఒకే పంట కాలువలో రూ.2లక్షలోపు రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేసి చూపించడం తమ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శమి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భారతదేశంలో ఒక నెల, ఒకే పంట కాలంలో రూ.31వేల కోట్ల రుణమాఫీ చేస్తామంటే ఎవరు నమ్మలేదని, సీఎం డిప్యూటీ సీఎం ఏం చేశారో తెలియదు కానీ ఒకే నెలలో రూ.18వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారని అన్నారు. శ్రీరాముడి చంద్రుడి సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టేందుకు ఆర్దికమంత్రి భట్టి విక్రమార్క ఎంతో కసర్తు చేశారని కొనియాడారు. ఈ రెండు లక్షలకు పైగా అప్పున్న రైతులు తమ ఖాతాలో మిగిలిన డబ్బులు ఎప్పుడు జమచేస్తే అప్పుడు రైతుల ఖాతాల్లో రూ.2లక్షలు జమ చేసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. రైతుల బ్యాంక్ ఖాతాల వివరాలు కావాలని 32 బ్యాంక్‌లను అడిగితే 42లక్షల ఖాతాలు ఇచ్చారని, అవన్నీ చూస్తే సుమారు రూ.31వేల కోట్లు అవుతుందని తెలిసిందని, అయినా సీఎం రేవంత్‌రెడ్డి వెనుకడుగు వేయకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీ చేయకపోతే ప్రభుత్వానికి అర్దమే ఉండదని అన్నారని ఆ వార్త ఫలితమే వైరా గడ్డ మీద రైతుల రుణమాఫీ పండుగ అన్నారు.కొంతమందికి రుణమాఫీ రాలేదని, మాకు వాట్సప్‌లు చేయండని కొన్ని పార్టీలు చెబుతున్నాయని అవన్నీ తమ పార్టీ మాట ఇవ్వకముందు ఉన్నటువంటి ఖాతాలు అయి ఉంటాయని బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో మాట ఇచ్చి ఎగ్గొట్టినటువంటి ఖాతాలు ఎన్ని ఉన్నాయో తెప్పించుకుని వాటికి రుణమాఫీ చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో మొదటి సారి నాలుగు ధపాలు ఇస్తే వడ్డికే సరిపోలేదని, రెండోసారి ప్రభుత్వంలో రింగ్ రోడ్డు అమ్మి సగం ఇచ్చి సగం మానేశారని విమర్శించారు. ఒక పక్క గోదావరి జలాలు ఇవ్వడం మరో పక్క రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేయడం తద్వారా రాష్ట్ర ప్రభుత్వం పాలన భారతదేశానికి మార్గదర్శకంగా నిలిచిందని తుమ్మల అన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాల మీద తెలంగాణ ప్రభుత్వం చేసిన విధంగా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని ఒత్తిడి రావాలన్నారు. గోదావరి జలాలను రాజీవ్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు, సాగర్ ఆయకట్టుకి నీరందించాలని రూ.600 కోట్లు శాంక్షన్ చేసి కేవలం మూడ్నాలుగు నెలల కాలంలోనే లింక్ కెనాల్ పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తుమ్మల వివరించారు. చిన్నసన్నకారు రైతులు, గిరిజన, రైతులకు తమ ప్రభుత్వంపై నమ్మకంతో ఎనిమిది కిలోమీటర్ల లింక్‌కెనాల్ కోసం భూములిచ్చారని, వారందరికి సీఎం ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ బహిరంగ సభకు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అధ్యక్షత వహించగా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, జారే ఆదినారాయణ, తెల్లంవెంక్రటావు, పాయం వెంకటేశ్వర్లు, రాంచంద్రునాయక్, ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, బలరాం నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేతలు తుంబూరు దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తల్లాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త**

తల్లాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వి. రవికుమార్, గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఎం. చంద్రమౌళి, అటవీశాఖ కార్యాలయం వద్ద రేంజర్ ఉమ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై బి. కొండలరావు, తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల వద్ద హెచ్ఎం. పారుపల్లి ప్రసూన, హోమియో ఆసుపత్రి వద్ద డాక్టర్ నీలిమ, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎండి. తాజుద్దీన్, తల్లాడ సొసైటి వద్ద ఆర్. వీరమోహన్‌రెడ్డి, గంగదేవిపాడు సొసైటీ వద్ద తూము వీరభద్రరావు, అనుమోలు బుద్ధిసాగర్‌లు



జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి ఏ. వనజ, సీహెచ్ఓ భాస్కర్, కొత్తా పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం ప్రసూన స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. హెచ్ఎం వచ్చే నెలలో పదవీ



విరమణ చేయనుండటంతో ఆమెకు ఇదే చివరి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కావడం గమనార్హం. అయితే విధి నిర్వహణలో నిజాయితీగా పనిచేయడంతో పాటు హెచ్ఎంగా తన వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని విద్యాశాఖలో పేరుంది.

# ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సత్తుపల్లి ఆర్యవైశ్య మండల, పట్టణ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్‌ల ఆధ్వర్యంలో 300 మంది నిరుపేదలైన కుటుంబాల వారికి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా దుప్పట్లు, టవల్స్, బిస్కెట్ ప్యాకెట్లు అందజేయడం జరిగింది. నియోజకవర్గంరలోని తొలి మహిళా ఎమ్మెల్యేగా మరియు ఆమె జన్మదినం సందర్భంగా ఆశా స్వచ్ఛంధ సంస్థ పిలుపు మేరకు గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు, టవల్స్ అందజేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.



రాఘమయి మాట్లాడుతూ సమాజంలో సేవ చేయడానికి ముందుకు వస్తున్నటువంటి ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయమని వారు ఎల్లవేళలా అన్ని వర్గాల ప్రజలకు సహాయ, సహకారాలు అందించడంలో ముందుంటారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో 300 మంది నిరుపేదలకు రియు హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, టవల్స్, బిస్కెట్‌ప్యాకెట్స్‌లను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ కు ఆశా స్వచ్ఛంధ సేవా సంస్థ ఫౌండర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లకు అందజేయగా, అట్టి దుప్పట్లు, టవల్స్‌లను అందజేయగా ఆమె నిరుపేదలకు, హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, కొత్తూరు ప్రభాకర్‌రావు, వందనపు అభిరామ్, వందనపు వర్షిణి, కొనిజెట్టి రోషన్ గుప్తా, నీలాద్రి దేవస్థానం డైరెక్టర్ గంగిశెట్టి జగదీష్ కుమార్, గుడిమెట్ల సోమేశ్వరరావు, గుండు ఉమా మహేశ్వరరావు, రతికంటి సత్యంబాబు, మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి , కోశాధికారి, కొలిశెట్టి శివ కుమార్, ఒంటిపల్లి ఆదినారాయణ, వాసవిక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావు, వనమా రేమష్, చిట్లూరి శ్రీను, దోసపాటి ప్రసాద్, మధు, అడపా సత్యనారాయ, సతీష్ కుమార్ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెలాడిన ముువ్వన్నెల పతాకం

**అశ్వాపురం, ఆగస్టు15, ప్రభాతవార్త.**

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని వాడవాడలా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి స్వర్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వరప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో సీఐ అశోక్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ శేషుబాబు, అశ్వాపురం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయంలో సీఈఓ వెంకటేశ్వర్లు, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ



సహకారసంఘం కార్యాలయంలో అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మొండికుంట కొమ్ముగూడెం అమ్మగారిపల్లిలో మండలంలోని24గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు మరియు సెక్రటరీలు, అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్య సంగ్రామంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు.

# విద్యార్ధులకు నగదు బహుమతులు

**వైరా, ఆగస్ట్15, ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలడుగు నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలడుగు నందు ఆ సంవత్సరం మార్చిలో జరిగినటువంటి పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించనటువంటి విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతిని అందజేయడం జరిగింది. కేసగాని దుర్గాప్రసాద్ జ్ఞాపకార్థం ప్రథమ బహుమతి విద్యార్థిని కుమారి మోదుగు ప్రవల్లికకు రూ.1500లు, అదేవిధంగా ద్వితీయ స్థానం వచ్చినటువంటి బోధిమిశెట్టి రమ్యకు కేసగాని కరుణ జ్ఞాపకార్థం వెయ్యి రూపాయలు నగదు బహుమతి కేసగాని కృష్ణవేణి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈ పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్లినటువంటి ఏవి.సీతారామారావు రూ.6వేలు ప్రథమ, ద్వితీయ స్థానాలు వచ్చినటువంటి విద్యార్థిని, విద్యార్థులకు రూ.2500లు, రూ.1500లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలడుగు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఈ.వెంకట్రాము, మాజీ సర్పంచ్ శీలం రమాదేవి,



అదేవిధంగా పాలడుగు పంచాయతీ సెక్రటరీ రవి, ఉపాధ్యాయుని, ఉపాధానయులు, ఏఏపిసి కమిటీ చైర్మన్ తేళ్లూరు తిరుపతమ్మ, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ట్యాంకర్‌ను ఢీ కొట్టిన బొగ్గు టిప్పర్ లారీ

**పెనుబల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త**





పెనుబల్లి మండలంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలి ఉన్నాయి.. తల్లాడ టూ దేవరపల్లి నేషనల్ హైవేపై బొగ్గు టిప్పర్ లారీకి బ్రేక్ డౌన్ కావడంతో రోడ్డు పక్కన ఆగి డాంబర్ ట్యాంకర్ లారీను వెనుక నుండి అతి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బొగ్గు టిప్పర్ లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి క్లీనర్ అక్కడికక్కడే మృతిచెందగా టిప్పర్ డ్రైవర్‌కు గాయాలు కాగా, పెనుబల్లి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మృతిచెందిన లారీ క్లీనర్ చుంచుపల్లి మండలం రాంపురం గ్రామానికి చెందిన రాయమల్లు (55) గుర్తించారు. క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన క్లీనర్ మృతదేహాన్ని బయటకు తీసేందుకు పోలీస్‌లు చాలా సేపు కష్టపడ్డారు. రోడ్డు ప్రమాదం కావడంతో నేషనల్ హైవేపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ అయింది.

## జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న లక్ష్మీ నారాయణ

**సత్తుపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



సత్తుపల్లి డివిజన్ పరిధిలో షెడ్యూల్డ్ కులాల వసతి గృహాల అభివృద్ధి శాఖలో డివిజనల్ అధికారిగా పనిచేస్తున్నటువంటి పి. లక్ష్మీనారాయణను జిల్లా ఉత్తమ అధికారిగా ఉన్నతా ధికారులు ఎంపిక చేయడంతో

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మంలో కలెక్టర్ ముజ్మిముల్‌ఖాన్ చేతుల మీదుగా లక్ష్మీనారాయణ ప్రసంశా పత్రాలు అందుకున్నారు. సత్తుపల్లి డివిజన్ పరిధిలోని షెడ్యూల్డ్ కులాల వసతి గృహాల అభివృద్ధితో పాటు కులాంతర వివాహాలు చేసుకున్నటువంటి వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి వివాహం చేసుకున్న వారికి రూ. 2.50 లక్షల బహుమతిని అందించేందుకు కృషి చేయడమే కాకుండా బీఆర్. అంబేద్కర్ విద్యానిధి పథకం కింద ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్లే షెడ్యూల్డ్ కులాల యువకులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం విషయంలో సేవలందించడంలో లక్ష్మీ నారాయణ మంచి అధికారిగా గుర్తింపు పొందడంతో 2024 సంవత్సరానికి గాను జిల్లాలోనే ఉత్తమ అధికారిగా పి. లక్ష్మీ నారాయణను ఎంపిక చేయడం జరిగింది. ఎస్సీ అభివృద్ధిశాఖలో సత్తుపల్లి డివిజన్ అధికారిగా (ఎఎస్ సిడివో)గా ఆగస్టు 15న జిల్లా ఉత్తమ అధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న లక్ష్మీనారాయణకు సత్తుపల్లి డివిజన్ పరిధిలోని ఎస్సీ వసతి గృహాల వార్డెన్‌లు అభినందనలు తెలిపారు.




# విద్యార్థులకు సూదిరెడ్డి ప్రోత్సాహిక అవార్డులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సూదిరెడ్డి ప్రోత్సాహిక అవార్డులు 2024 ప్రధానోత్సావ కార్యక్రమం గురువారం పాఠశాలలో జరిగింది. ప్రవాస భారతీయులు సూదిరెడ్డి ప్రతాప్, ప్రదీప్ రెడ్డి, స్వాతి, వారి కుటుంబ సభ్యులు విహాన్, విరాట్ ఆర్థిక సహాయంతో గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన కొండా ప్రణదీప్, కంపసాటి అవంతి,జుంజురి హర్షిత్‌సింహులకు, ద్వితీయ స్థానం సాధించిన దల్లి కౌశిక్‌సాయి, బట్టా రాధిక, శెట్టి రమ్య, కొమరం దుర్గారావు



అనే విద్యార్థులకు నగదు ప్రోత్సాహిక బహుమతులను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సూదిరెడ్డి ప్రతినిధులైన దేవదాసు రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను అందించారు. అలాగే నర్సాపురం గ్రామానికి చెందిన రావులపల్లి రాంప్రసాద్, రావులపల్లి రవికుమార్, వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రావులపల్లి పృథ్వి చేతుల మీదుగా ఆ విద్యార్థులకు ఒక్కక్కరికి రూ.1000 చొప్పున ప్రోత్సాహిక బహుమతులను అందించారు. విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు వ్యక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో పాఠశాల విద్యార్థి, అతని సోదరుడిని హత్య చేసిన మావోయిస్టులు

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో మావోయిస్టులు పాఠశాల విద్యార్థితో పాటు అతని సోదరుడిని హత్య చేసిన సంఘటన ఇది. ఇందుకు సంబంధించి అక్కడి పోలీసు ఉన్నతాధికారులు తెలిపిన వివరాల ప్రకారం … ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా పువర్తి గ్రామంలో 16 ఏండ్ల బాలుడు సోయం శంకర్, అతని సోదరుడు సోయం ధృవాలను మంగళవారం రాత్రి మావోయిస్టులు హత్య చేశారు. పోలీసు ఇన్‌ఫార్మర్‌గా భావించే వీరిని మావోయిస్టులు హతమార్చారని అక్కడి ఎస్పీ వెల్లడించారు. 16 యేండ్ల బాలుడు సోయం శంకర్ పల్నాడ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడని పేర్కొన్నారు.

## జైలర్ ఉపేందర్‌కు వరించిన ప్రశంస పత్రం

-అందజేసిన మంత్రి తుమ్మల

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని ప్రత్యేక సబ్ జైలు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జిడుగు ఉపేందర్ గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. తన విధులను నిస్వార్థంగా, నిజాయితీగా నిర్వహించడం కారణంగా బహుమానం వరించినట్లు పలువురు ప్రముఖులు పేర్కొంటూ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన రోటరీ క్లబ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:




స్థానిక సెయింట్ పాల్స్ స్కూల్ నందు రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో దార బాలాజీ రావు అధ్యక్షతన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. రోటరీ క్లబ్ ఎప్పుడు పర్యావరణ పరిరక్షణ తమ వంతు ప్రయత్నం చేస్తుందని, దానిలోని భాగంగా మొక్కలు నాటటము జరిగింది. ఈ కార్యక్రమంలు ప్రోగ్రాం చైర్మన్ పాస్ట్ ప్రెసిడెంట్ అబ్రహం, సెక్రటరీ విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోద రాంబాబు, రఫీ, మధు, అజయ్ కుమార్, వసంతరావు, సభ్యులు చలపతి, వైస్ ప్రెసిడెంట్ అజీమ్ పాషా, శేషుకుమార్, కొత్త రామకృష్ణ, భద్రం, సీతా రామరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న ఎంవీఐ తోట కిషన్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం ఎంవీఐగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి తోట కిషన్ తన వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఎంతో సౌమ్యంగా తన బాధ్యతలు నిర్వహిస్తూ ఎంవీఐగా మంచిపేరు సంపాదించారు. ఈ నేపథ్యంలో పంద్రాగష్టు సందర్భగా ఆయన ఉతమతన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అవార్డును అందుకోవడం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## వ్యకాస ఆధ్వర్యంలో అర్ధరాత్రి జన జగరణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామం వద్ద యలమంచి సీతారామయ్య భవన్‌లో బుధవారం రాత్రి జన జగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమైయ్యాయని అందుకు నిరసన వ్యక్తం చేస్తూ ఆట పాట వంట వార్పులతో జన జగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీ కృష్ణ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ రైతులు తమ వ్యవసాయ కార్మికుల బ్రతుకులలో మార్పు లేదని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆర్థికంగా రైతులు చితికిపోతున్నారని ఆయన దుయ్యబట్టారు. కార్మికుల హక్కులు, చట్టాలు కాలారాస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు, రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్మం చంద్రయ్య, యలమంచి శీనుబాబు, మర్మం సమ్మక్క, వొల్లి సత్యనారాయణ, కాక కృష్ణ, వీర్రాజు, కల్లూరి దేవి, శ్రీను, ముత్యాలరావు, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త



దుమ్ముగూడెంలో మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం అనేక గ్రామాలలో, ప్రభుత్వ కార్యాల యాలలో నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ అశోక్ కుమార్, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ అశోక్ బాబు, అలాగే మండల పరిషత్ కార్యాలయం, విద్య వనరుల కేంద్రం, దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండను ఎగురవేసి జెండావందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది మహనీయులు ప్రాణ త్యాగాలు చేసారని, నేడు స్వేచ్ఛ వాయువును పిల్చి స్వేచ్ఛగా బ్రతుకుతున్నామంటే వారి త్యాగాల ఫలితమేనని అన్నారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద నాయకులు జాతీయ జెండాలను ఎగరవేశారు. దుమ్ముగూడెం గ్రామంలోని ఆనాడు స్వాతంత్ర పోరాటంలో కీలక భూమిగా వ్యవహరించిన మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్ర బోస్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రక్తదానం చేసి ఆదుకున్న కనుబుద్ధి దేవా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రాణపాయంతో కొట్టుమిట్టడుతున్న ఒక జ్వరపీడితుడాకు రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ సోసల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవాను పలువురు అభినందించారు. చర్ల మండలం గన్నవరం కాలనీకి చెందిన వ్యక్తి కృష్ణ అనే వ్యక్తి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ భద్రాచలంలోని ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ప్లేట్ లెట్స్ 19వేలకు తగ్గిపోవడంతో అత్యవసరంగా ప్లేట్ లెట్స్ ఎక్కించాలని వైద్యులు సూచించారు. సమాచారం తెలుసుకున్న దుమ్ముగూడెం మండలం కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కనుబద్ది దేవా సహృదయంతో స్పందించి భద్రాచలం వెళ్లి ఆ రోగికి బీ పాజిటివ్ గ్రూప్ రక్తాదానం చేసాడు. అతని మానవత్వాన్ని తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు ఆయనను అభినందించారు.

## వ్యవసాయ క్షేత్రంలో పంద్రాగస్టు వేడుకలు

జూలూరుపాడు, ఆగస్టు 15 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని జూలూరుపాడు వ్యవసాయ క్షేత్రంలో పంద్రాగస్టు వేడుకలు గురువారం జరిగాయి. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ పాల్గొని జెండా ఎగురవేశారు. గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మాదినేని సతీష్, సిరిపురపు పుల్లారావు, గోపాలరావు, వందనపు సుబ్బు పాల్గొన్నారు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. సీఐ ఇంద్రసేనారెడ్డి పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి రుక్మిణీదేవి, తహసీల్దార్ కార్యాలయంలో, అటవీశాఖ కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు, సహకార కార్యాలయంలో అధ్యక్షుడు చీమలపాటి బిక్షం, సాయి ఎక్స్‌లెంట్ పాఠశాలలో ప్రిన్సిపాల్ శారదా దేవి, సబ్ స్టేషన్‌లో ఏఈ సతీష్, పీహెచ్‌సీలో డాక్టర్ వెంకటేశ్వర్లు త్రివర్ణ పతాకాలు ఎగురవేశారు.



# ఎస్పీ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, - (ప్రభాతవార్త): 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య





దినోత్సవం లాంటి జాతీయ పండుగలు సమాజానికి మన వంతు సేవలను ఏ విధంగా అందజేయాలో గుర్తు చేస్తాయని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఒక్కరిని సమానంగా చూడటం, ప్రతీ బాధితుడికి న్యాయం చేయలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్ధకత అని అన్నారు. అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, ఎస్‌బీ ఇన్స్పెక్టర్లు నాగరాజు, శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాస్, కార్యాలయ ఏవో



జయరాజు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డయల్ 100కు ఫోన్ రాగానే వెంటనే స్పందించాలి

**- వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన మల్టీజోన్ I ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి**

కొత్తగూడెం క్రైం, - (ప్రభాతవార్త): వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా మెలుగుతూ వారి సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేయాలని, డయల్ 100కు ఫోన్ రాగానే వెంటనే స్పందించాలని మల్టీజోన్1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా ఎస్పీ రోహిత్‌రాజు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి రికార్డులు తనిఖీ



చేశారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకొని నేరాలను చేదించడంలో, నేరాలను



నియంత్రించడంలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, సీఐ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుకున్న పాఠశాలకు సరస్వతి విగ్రహం వితరణ

చంద్రుగొండ, ఆగస్టు 15 - (ప్రభాతవార్త): మండలంలోని గానుగపాడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న మేదరాజుల నరసింహారావు అనే పూర్వ విద్యార్థి తనకు ఉన్న దానిలోనే తను చదువు నేర్చుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలని చిన్న ఆశ తపన... ఆ తపనని గత మూడు నెలల క్రితం పాఠశాలలో వెళ్లి హెచ్ఎం డి.సూర్యం తెలిపారు. తను చదువు నేర్చుకున్న ఈ పాఠశాలకు సరస్వతి విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో వితరణగా చేస్తానని అనగా ఆ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అందులోనే భాగంగానే గురువారం పంద్రాగస్టు





సందర్భంగా ఆ పాఠశాలలోనే జెండా ఆవిష్కరణ అనంతరం సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠ చేసి గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ... పాఠశాలకు సరస్వతి విగ్రహం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆ చదువుల తల్లి దయవల్ల నేను చదుకున్నదానిలోనే ఇదే గ్రామంలో చిన్న వరల



కుటీర పరిశ్రమతో కుటుంబాన్ని పోసించు కుంటున్న నా ఇద్దరు కొడుకు చదువుల తల్లి సరస్వతి దయతో చదువులో ముందంజలో ఉన్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, పూర్వ విద్యార్థి మేదరాజుల దిలీప్, ఏఈవో, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ తోటకూర నాగలక్ష్మిలు పాల్గొన్నారు.

## రకరకాల వేషధారణలో చిన్నారులు

చంద్రుగొండ, ఆగస్టు 15 - (ప్రభాతవార్త): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చంద్రుగొండ మండలంలోని పాఠశాలల చిన్నారులు రకరకాల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. జాతీయ నాయకుల వేషధారణలతో చిన్నారులు తమ దేశభక్తిని చాటుకున్నారు. చిన్నారుల







వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 15 - (ప్రభాతవార్త): మండలంలోని హేమచంద్రాపురం గ్రామానికి చెందిన బోళ్ల వెంకటరెడ్డి బుధవారం మృతి చెందాడు. ఆయన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దీంతో ఆయన పెద్ద కుమార్తె జానకి తండ్రికి తలకొరివి పెట్టింది. వెంకటరెడ్డి మృతి పట్ల పలువురు రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు సంతాపం తెలిపారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సింగరేణి ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు15 - (ప్రభాతవార్త): రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిలో ప్రతిభను కనబరిచిన ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా సన్మానించారు. 11 ఏరియాల నుంచి 12మంది ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. వీరిని కుటుంబసభ్యులతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎండీ బలరామ్, డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి, యూనియన్ నాయకులు సీతారామయ్య, జీఎంలు సన్మానించారు.

ఉత్తమ ఉద్యోగులుః - బొబ్బాల మల్లారెడ్డి ఈపీ ఆపరేటర్, కేటీకేఓసీ -2, భూపాలపల్లి ఏరియా - అబ్దుల్ రజాక్ ఈపీ ఆపరేటర్ ఓసీపీ - 1, ఆర్‌జీ3 ఏరియా - బానోత్‌కార్తీక్ ఫోర్‌మెన్ ఆటో - మెకానిక్, ఆండ్రియాల ప్రాజెక్టు, - సల్ల బిక్షపతి ఈపీ ఆపరేట్ జీడీకే, ఓసీపీ 3, ఆర్‌జీ2 ఏరియా - ఉడుతా బుచ్చయ్య రాంకర్ - షటిల్ కార్ ఆపరేటర్, జీడీకే 11 ఇంక్లైన్ ఆర్‌జీ 1 ఏరియా - ఎంజారపు విజయ్‌కుమార్ ఈపీ ఆపరేటర్, ఖైరగూడ, ఓసీపీ బెల్లంపల్లి ఏరియా - పొట్టా రాజలింగయ్య హెడ్ ఓవర్‌మెన్ శాంతిఖని, మందమర్రి ఏరియా- క్రరే బీరయ్య ఎస్‌డీఎల్ ఆపరేటర్, ఆర్‌కే 6ఇంక్లైన్, శ్రీరాంపూర్ ఏరియా- షేక్ మైబాషా ఎలక్ట్రీషియన్ ఏరియా వర్క్‌షాప్, మణుగూరు ఏరియా- కొంగర వెంకటేశ్వర్లు ఫిట్టర్ కేటీసీ, ఇల్లెందు ఏరియా- బనవెల్లి శ్రీనివాసరావు ఫిట్టర్ కిష్టారం, ఓసీ కొత్తగూడెం ఏరియా- మహమ్మద్ నిసారుద్దీన్ సీనియర్ అసిస్టెంట్, ఎన్‌టీపీపీ

## ఎంపీడీవో కార్యాలయంలో జెండా పండుగ





చుంచుపల్లి, ఆగస్టు 15 - (ప్రభాతవార్త): చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జెండా పండుగ జరిగింది. ఎంపీడీవో వీడీవీ అశోక్‌కుమార్ జెండా ఎగురవేశారు. కార్యాలయం సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు. మాజీ జెడ్పీ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రావు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రగతిమైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నేత మూడ్‌జయరాం నాయక్ కుమారుడు విశ్వామిత్ర చౌహాన్‌ను అభినందించారు.

## పదో తరగతిలో టాపర్‌కు రూ.10 వేలు ఆర్థిక సాయం



చంద్రుగొండ, ఆగస్టు 15 - (ప్రభాతవార్త): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా జరిగాయి. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా 2023-24 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ టాపర్ విద్యార్థిని మహ్మద్ ఆఫియాకు తాళ్లూరి సుధాకర్ (రిటైర్డ్ టీచర్) రూ.5 వేలు, రామకృష్ణ, కేశవ్‌రావు, విజయులు రూ.10 వేలు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వాజిద్, మధు, లక్ష్మణ్, సృజన, రామకృష్ణ, వీరన్న, కైసారి, ఇందిరా, సత్యవాణి, సుజాత, సతీష్, నరేష్, హరిసింగ్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం...

**- జిల్లాలో మొత్తం 44,495 మంది రైతుల ఖాతాల్లో రూ.269,28,80,000 నగదు జమ**
**- చెప్పిన మాట ప్రకారమే రుణమాఫీ చేశాం- గోదావరి జలాలతో రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు**
**- పంద్రాగస్టు వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

*కొత్తగూడెం, ఆగస్టు 15 - ప్రభాతవార్త:*
ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య జీవితం అని, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశ మంతటా పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సంపదను సృష్టించి ప్రజలకు పంచాలనే నినాదంతో ఈ ప్రభుత్వం



ప్రజాపాలన పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు తెలియజేయడానికి చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పోలీసుల



నుంచి ప్రత్యేక కవాతు వందనంస్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. రైతాంగానికి ఆర్థికంగా అండగా నిలవాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం అని, సాగునీరు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ పథకాలతో పాటు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామన్నారు. పంటల నమోదు, పత్తి సాగుతో పాటు



ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులను మరింత ప్రోత్సహిస్తుందని అన్నారు. 2023-24 యాసంగి కాలానికి 1,77,646 మంది రైతులకు రూ.268,16,88,000 రైతు భరోసా పథకంలో భాగంగా నిధులను నేరుగా రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. 2024-25 వానాకాలం రైతు భరోసా పథకంపై ఇంకా మార్గదర్శకాలు రావాల్సి ఉందన్నారు. రైతు బీమా కింద మరణించిన



645 రైతు కుటుంబాలకు 5 లక్షల చొప్పున రూ.32,25,00,000 ఆర్థిక సాయాన్ని అందించామన్నారు. పంట రుణమాఫీ పథకంలో భాగంగా 2024లో మొదటి విడత రూ.లక్ష వరకు 28,018 మంది రైతులకు రూ.132 కోట్ల 6 లక్షల 83 వేల నగదు, రెండో విడతలో రూ.1.50 లక్షల వరకు రుణం ఉన్న 16,377 మంది రైతులకు రూ.137,21,96,000 రుణమాఫీ చేడయం జరిగిందని, ఇది చెప్పడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లాలో మొత్తం 44,495 మంది రైతులకు రూ.269,28,80,000 నేరుగా రైతుల ఖాతాలో జమ చేసి రైతు ప్రభుత్వమని నిరూపించుకున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం రెండు లక్షల లోపు మూడో విడత రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టబోతున్నామన్నారు. ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు వరప్రధాయిని అని, ఒకసారి పెట్టుబడి పెడితే 30 సంవత్సరాల వరకు పంట తీసుకునే ఏకైక పంట పామాయిల్ అన్నారు. డ్రిప్ ఏర్పాటుకు ఎస్సీ,ఎస్టీ రైతులకు వంద శాతం, మిగతా రైతులకు 90 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు. గోదావరి జలాల సద్వినియోగంతో రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు అందించేందుకు రూ.13.58 వేల కోట్లతో సీతారామా ఎత్తిపోతల పథకం చేపట్టామన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి



సహకార సంఘాలను ఏర్పాటు చేసునతన్నట్లు చెప్పారు. జిల్లాలో 6 వ్యవసాయ మార్కెట్ల పరిధిలో 34 వేల 650 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాములు నిర్మించామని, నాబార్డు సహకారంతో రూ.36 కోట్ల వ్యయంతో 60 వేల మెట్రిక్ టన్నులు సామర్థ్యం కలిగిన 19 గోదాములు నిర్మించామన్నారు. జిల్లాలో 21 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా 7,509 మెట్రిక్ టన్నుల ఎరువులు, 506 మెట్రిక్ టన్నుల విత్తనాలు పంపిణీ చేశామన్నారు. విద్యుత్ శాఖ ద్వారా పేద ప్రజలకు అండగా నిలవాలని గృహ జ్యోతి పతకం తెచ్చామన్నారు. 2,85,979 గృహ విద్యుత్ మీటర్లు ఉండగా, అందులో గృహ జ్యోతి పథకానికి 1,56,480 మంది అర్హులు నిలిచారన్నారు. జిల్లాలో 52,581 మంది 57 రకాల ఉచిత రకనత పరీక్ష సేవలను వినియోగించుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిందని, ఈ పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు రూ.4,89,55,747 విలువైన వైద్య సేవలు 2599 మంది సద్వినియోగం చేసుకున్నారన్నారు. అనంతరం ఉత్తమ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజలు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా జెండా పండుగ

*పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణం, మండలంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి నాయకులు, అధికారులు గౌరవ వందనం చేశారు. పాల్వంచ సొసైటీ కార్యాలయంలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు జాతీయ జెండాను





ఎగురవేశారు. వైస్ చైర్మన్ కనకేష్ పటేల్, కనకగాల నారాయణరావు, జరబన సీతారాంరెడ్డి, చౌగానిపాపారావులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల పాల్గొని జెండా ఎగురవేశారు. కూరగాయల మార్కెట్‌లోని మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, కొండం వెంకన్నగౌడ్, నూకల రంగారావులు పాల్గొన్నారు. కేటీపీఎస్



5,6 దశల అడ్మినిస్ట్రేటీవ్ భవనంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సీఈ ప్రభాకర్‌రావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కృష్ణ, రామారావు, మోక్షవీర్‌లు పాల్గొన్నారు. భిక్కుతండా పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి తిరుపతయ్యులు జాతీయ జెండా ఎగురవేశారు. పాల్వంచలోని పాత ఆర్డీవో కార్యాలయం వద్ద బీజేపీ మాజీ జిల్లా అద్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## జిల్లా రైతులకు ప్రాజెక్టు నీరు అందించాకే ఇతర ప్రాంతాలకు వదలాలి



*ములకలపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:*
సీతారామ ప్రాజెక్టు సాగునీరును జిల్లా రైతాంగానికి అందించిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు తరలించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పూసుగూడెం సీతారామప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి వస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేయడానికి వెళ్ళిన రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక నాయకులను పోలీస్‌లు అడ్డగించి అరెస్టు చేశారు. ఈ సందర్భంఆ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశి, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్, జిల్లా కార్యదర్శి గౌరి నాగేశ్వరరావులు మాట్లాడుతూ పోలీస్‌ల అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై జిల్లా రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సాగునీరు అందని బీడుభూములు వేల ఎకరాల్లో ఉన్నాయని వాటికి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించాలని అన్నారు. లేని పక్షంలో వామపక్ష, కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, యలమంచిలి వంశి, జి నాగేశ్వరరావు, కె కిషోర్, రవికుమార్, నిమ్మల మధు, రాంబాబు, వెంకటేశ్వర్లు, నరేష్‌లు ఉన్నారు.

## అంగన్‌వాడీ టీచర్‌కు ప్రశంసా పత్రం



*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 15 - ప్రభాతవార్త:*
మండలంలోని రేగళ్ల సెక్టార్ గంగమ్మకాలనీ అంగన్‌వాడీ టీచర్ జ్యోతి ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ అవార్డు దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగిన వేడుకల్లో మంత్రి తుమ్మల చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావ్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, జిల్లా సంక్షేమాధికారి విజేతలను ఆమెను అభినందించారు.

## 33వ డివిజన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*కార్పొరేషన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:*
నగరంలో 33వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గీత వెంకన్న పాల్గొని జెండా ఆవిష్కరించారు. కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రం మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే జాతీయ పండుగ స్వాతంత్ర్యం దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ‘ముసుగు’తొలగించి ‘పివి’ విగ్రహానికి పాలాభిషేకం

## పివి తెలుగుప్రజల ఠీవి



*మధిర,ఆగస్టు15(ప్రభాతవార్త)*

ప్రపంచంలో ఉన్న తెలుగువారితో పాటు ప్రపంచదేశాలలో మేధావిగా,పాలనాదక్షకునిగా పేరుగడించిన మాజీప్రధాని భారతరత్న డా.పి.వి.నర్సింహారావు విగ్రహానికి 15ఏళ్ళుగా ముసుగు వేసి అవమానించడం సిగ్గుచేటని బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలువేరుసాంబశివరావు,రామిశెట్టినాగేశ్వరరావు,వర్స కట్లస్వర్ణాకర్ పేర్కొన్నారు. ఆజాదీకా అమృత్ ఉత్సవాలు‘హర్‌ఘర్‌తిరంగా’ కార్యక్రమంలో బాగంగా ప్రధాని మోడి పిలుపునందుకున్న బిజెపి శ్రేణులు పట్టణంలో నెలకొల్పిన మహాత్మా గాంధి,అంబేద్కర్,పివినర్సింహారావు విగ్రహాలను శుభ్రంచేసి పాలాభిషేకాన్నిచేసి పూలమాలలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏలూరినాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ధిక సంస్కరణలతో దేశ ఆర్ధికవ్యవస్థను మార్గంలో పెట్టి నేడు ప్రపంచదేశాలలో అగ్రబాగాన నిలిచేదిశగా మార్గనిర్ధేశాన్ని చేసిన ప్రజ్ఞాశాలి, మేధావి,బహుభాషాకోవిదుడు పివినర్సింహారావు అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా దేశానికి తమత్యాగాలను,పాలనను అందించిన మహానేతలను గౌరవించుకోవడం వారి చరిత్రలను భావితరాలకు అందించడం ప్రతిఒక్కరిబాద్యత అన్నారు. కొంతమంది స్వార్ధప్రయోజనాలకోసం 2008లో మాజీప్రధాని పివి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించకుండా నేటివరకు ముసుగులో కొనసాగించడం మహానాయకులను,భారతరత్నలను అవమానించడమేనన్నారు. స్వాతంత్ర్యవేడుకల్లో బాగంగా ఆయన విగ్రహాన్ని శుభ్రంచేసి పాలాభిషేకంచేయడం గర్వంగా ఉందన్నారు. ఇకనైనా జాతీయనాయకులు, మహానాయకుల విగ్రహాలను సముచితంగా గౌరవించేవిధంగా పాలకులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేసారు.

**మళ్ళీముసుగేసిన దుండగులు :** కాగా పివి విగ్రహానికి ముసుగు తొలగించి స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా వివి నర్సింహారావు విగ్రహానికి పాలాభిషేకంతో పూలమాలలు వేసి నివాళులర్పించిన కొద్దిసేపటికే గుర్తుతెలియని వ్యక్తులు పివివిగ్రహానికి ప్లాస్టిక్ సంచులతో ముసుగుతొడగడంపై ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. ముసుగువేసిన నిందితులను గుర్తించి చట్టపరిధిలో కఠినంగా శిక్షించాలని పట్టణప్రముఖులు, బిజెపి డిమాండ్‌చేసింది.

# మధిరలో రెపరెపలాడిన త్రివర్ణపతాకం



*మధిర,ఆగస్టు15 (ప్రభాతవార్త)*

78వ వజ్రోత్సవత స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను మధిర డివిజన్ పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు సిబ్బంది పతాకావిష్కర కార్యక్రమాలతో వేడుకగా జరుపుకున్నారు. అలాగే ప్రభుత్వ,ప్రయివేటు విద్యాసంస్థలతో పాటు వర్తకవ్యాపారవర్గాల సంఘాల కార్యాలయాలలో పతాకావిష్కరణలు చేసారు. మధిర శాసనసభ్యుడు డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క క్యాంపుకార్యాలయంలో కార్యాలయ బాద్యుడు రాజేష్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. మధిర మండల కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోకలత, తహాశీల్దార్ కార్యాలయం లో తహాశీల్దార్ రాళ్ళబండ రాంబాబు, జూనియర్‌సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి టి.కార్తీక్‌రెడ్డి, మధిర పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సిఐ డి.మధు, విద్యుత్‌శాఖ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఎం.అనూరాధ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంఛార్జ్ డా.కనకపూడిఅనిల్‌కుమార్, పట్టణ పోలీస్‌స్టేషన్,రూరల్ స్టేషన్‌లలో ఎస్‌హెచ్‌వోలు సంధ్య,లక్ష్మీభార్గవిలు దెందుకూరు పిహెచ్‌సిలో డా.పృధ్వీ, ఎక్సైజ్‌సర్కిల్ కార్యాలయంలో సిఐ జంపాలరామ్మూర్తి,ఆర్యవైశ్యకళ్యాణమండపంలో అధ్యక్షుడు కురువెళ్ళకృష్ణ, భరతటెక్నోస్కూల్‌లో అధినేత శీలంవెంకటరెడ్డి,శ్రీనిధి విద్యాసంస్థల్లో కళాశాలల్లో అంజన్‌బాబు, తాళ్ళూరిరమేష్, అనిల్‌నెహ్రూ, టిడిపి కార్యాలయంలో జిల్లా బాద్యుడు మల్లాదిహనుమంతరావు, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సూరంశెట్టికిశోర్, తెరాస కార్యాలయంలో మాజీ జడ్పీఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ బాద్యుడు ఏలూరినాగేశ్వరరావు,12వవార్డులో కౌన్సిలర్ మాజీఛైర్‌పర్సన్ మొండితోకనాగరాణి పతాకావిష్కరణలు చేసారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటోస్టాండ్ వద్ద జరిగిన కార్య క్రమంలో ,సిపిఐజిల్లా నాయకుడు బెజవాడరవిబాబు పతాకావిష్కరణలు చేసారు. అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయితీలలో ఆయా పంచాయితీల సర్పంచ్‌లు జాతీయ పతాకావిష్కరణలు చేసారు.

# క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మర్రి

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా



*బోనకల్ ఆగస్టు 15, (ప్రభాతవార్త) :*

క్రమశిక్షణతో నిరంతరం సిపిఎం అభివృద్ధికి విశేషమైన కృషిచేసిన మహనీయుడు మర్రి వెంకయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి నాన్న నాగేశ్వరావు అన్నారు మండలవ పరిధిలోనే ఆలపాడు గ్రామంలో మర్రి వెంకయ్య దశదిన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి నున్నా నాగేశ్వరరావు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యనమదల విక్రం చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. మర్రి వెంకయ్య చిత్రపటానికి నున్నా నాగేశ్వరరావు పొన్నం వెంకటేశ్వరరావు చింతలచెరువు కోటేశ్వరరావు దొండపాటి నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మర్రి వెంకయ్య స్థూపానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అదేవిధంగా అమర జీవులు మర్రి నాగయ్య, మర్రి కోటయ్య, మర్రి చంద్రయ్య, స్తూపాలకు కూడా పూలమాల వేసి వారు నివాళులర్పించారు. నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు ఆళ్లపాడు గ్రామంలో సిపిఎం అభివృద్ధికి మర్రి వెంకయ్య కుటుంబం ఎనలేని కృషి చేసిందన్నారు సిపిఎం నాయకులు పారా వెంకటేశ్వరరావు తో పాటు గ్రామంలో మొట్ట మొదటగా సిపిఎం పార్టీలో చేరారు అన్నారు. పారా వెంకటెశ్వరరావు హత్యకు గురైన భయపడకుండా అనెక ఆటంకాలు ఎదుర్కొంటూ ముందుకు సాగారన్నారు. ఆళ్లపాడు లో ఇద్దరు ముగ్గురు తో ప్రారంభమైన సిపిఎం సర్పంచిగా విజయం సాధించే వరకు ఎదిగిందన్నారు. మర్రి వెంకయ్య కుటుంబం నేటికీ సిపిఎం జెండాలోనే జీవనం సాగిస్తున్నారన్నారు కమ్యూనిస్టు అంటేనే కష్టాలని కానీ కొంతమంది ప్రలోభాలకు, పదవులకు,డబ్బులకు లొంగి వెళ్ళిపోతున్నారన్నారు. కానీ మర్రి వెంకయ్య కుటుంబం మాత్రం అటువంటి వాటికి దూరం గా ఉంటూ సిపిఎం ను ప్రాణంగా భావిస్తూ జీవిస్తూ వస్తున్నారన్నారు. మర్రి వెంకయ్య కుటుంబం మాత్రం అటువంటి వాటాకి దూరంగా ఉంటూ సిపిఎం ను అంటిపెట్టుకొని పార్టీ నిర్ణయానికి కట్టుబడుతూ ఎర్రజెండా నీడలోనే ప్రజాసమస్యల పరిష్కారం అవుతాయని నమ్మకుం టూ వస్తున్నారన్నారు ప్రజా సమస్యల పరిష్కారంలో వెంకయ్య చేసిన కృషి కూడా మరువలేనిన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చిట్టు మోదు నాగేశ్వరరావు పెద్దపోలు కోటేశ్వరరావు కిలారు సురేష్ సిపిఎం నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు బండి నాగేశ్వరావు సూర్య దేవర హనుమంతరావు పారా లక్ష్మీనారాయణ మందా సైదులు ఏసు పోగు బాబు, నల్లమల నాగేశ్వరరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు తోట రామాంజనేయులు మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకేన పవన్, బోళ్ళ ప్రసాద్, కాంగ్రేస్ నాయకులు తోట చలపతి పాల్గొన్నారు.

## జెండాకు సెల్యూట్ చేసిన చిన్నారులు.

**కరకగూడెం** :మువ్వన్నెల జెండాను చూడగానే ప్రతి ఒక్కరి మనుసు ఉప్పొంగుతుంది. కరకగూడెంలో సయ్యద్ ఆరిఫ్‌హుస్సేన్ అనే యువకుడు తన చిన్నారి కవల పిల్లలు అర్పియా,ఆసిఫాకు మూడు రంగులు దుస్తులు ధరింపజేసి వారి చేత జాతీయ జేండాకు సెల్యూట్ చేయించి తన దేశ భక్తిని చాటుకున్నాడు..






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మందాకృష్ణను కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు



*మధిర,ఆగస్టు15(ప్రభాతవార్త)*

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు ఎస్సీ వర్గీకరణ ఉద్యమకర్త మందాకృష్ణమాదిగను ఆసంఘం జిల్లా అధ్యక్షుడు కూరపాటిసునీల్‌మాదిగ తో కూడిన నాయకులు హైదరాబాద్‌లో గురువారం కలిసి అభినందనలు తెలిపారు. 30ఏళ్ళ సుధీర్ఘపోరాటంతో మాదిగలకు న్యాయం చేసేందుకు ఆయన చేసిన పోరాటానికి దేశఅత్యున్నత న్యాయస్థానం వర్గీకరణకు బాసటగా తీర్పునివ్వడం జరిగిందన్నారు. మాదిగజాతియువత భవిష్యత్‌కు ఈవర్గానికి సముచిత గౌరవం దక్కేందుకు కృషిచేసిన మందాకృష్ణ పోరాటపటిమ మార్గదర్శకం ఆదర్శనీయమన్నారు. ఈకార్యక్రమంలో కొండూరురాజేష్,చింతరాలనవీన్,కందుకూరునాగబాబు,గద్దలకరుణ,పగిడిపల్లిచిన్న,బేతపూడిగోపి,మోష తదితరులు ఉన్నారు.

## పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

*మధిరరూరల్, ఆగస్టు 15, (ప్రభాతవార్త):*



మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదోతరగతిలో 9జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగదు ప్రోత్సాహక బహుమతులను పలువురు దాతలు అందజేశారు. పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో దాతలు చెరుకూరి వెంకటేశ్వరరావు రూ.16వేలు, యరమల ఆనందరెడ్డి రూ.ఆరువేలు, సూరిశెట్టి సోదరులు రూ.ఐదువేలు, పంగా శేషగిరి రూ.1850ల నగదు బహుమతులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే నాగండ్ల దినేష్ తండ్రి నాగండ్ల వెంకటప్రసాదరావు సహకారంతో ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులకు రూ.12వేల విలువైన సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం తోట నర్సింహారావు, మునిసిపల్ వైస్‌చైర్మన్ శీలం విద్యాలత, కౌన్సిలర్లు తొగరు వరలక్ష్మి, ఎం.కల్యాణి, ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న సర్వేయర్

*మధిరరూరల్, ఆగస్టు 15, (ప్రభాతవార్త):*



ఖమ్మంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అత్యుత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం మధిర సర్వేయర్ బి.ఉషారాణికి సేవ పురస్కారాన్ని ప్రకటిం చారు. అత్యుత్తమ సేవ పుర స్కారాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ చేతులమీదుగా ఉషారాణి అందుకున్నారు.

సహచర సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది ఉషారాణిని అభినందించారు.





# కేసీఆర్, హరీష్‌రావులకు చిత్తశుద్ధి లేదు...

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామం వద్ద రాజీవ్ లింక్ కెనాల్ రెండో పంప్‌హౌస్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం స్విచ్చాన్‌చేసి ప్రారంభించారు. ముందుగా హెలీక్యాప్టర్‌లో వచ్చిన సీఎంకు మంత్రులు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికి పంప్‌హౌస్ వద్దకు తోడ్కొని వెళ్లారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన స్విచ్చాన్ చేసి నీటిని విడుదల చేశారు. అనంతరం మంత్రుల సమక్షంలో సీతారామా ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ములకలపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఎం మాట్లాడారు. కేసీఆర్, హరీష్‌రావులు కాలయాపన చేశారని, కమీషన్ల కోసం పంపులు, మోటార్లు బిగించారే తప్ప ఏమీ చేయలేదని అన్నారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరిట కోట్లు దండుకుంటున్నారే తప్ప ఎక్కడా పనులు చేయలేదని సీఎం మండిపడ్డారు. గోదావరి జలాలు తాము చల్లుకోలేదని, గోదావరి తల్లే తమను ఆశీర్వదించిందని అన్నారు. తమ ఆలోచనలో ఎలాంటి లోపం లేదని, క్రూరత్వం లేనందువల్లే అన్ని సజావుగా జరిగాయన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు డిపాజిట్లు లేకుండా బీఆర్‌ఎస్ నాయకులను ఓడించినా వారికి ఇంకా బుద్ధి రాలేదన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని గొప్పగా జరుపుకునే పంద్రాగస్టు నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్ష నెరవేర్చే సీతారామా ప్రాజెక్టు ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో పాల్గొనడం గొప్ప విషయమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నీళ్లతో పాటు నిధులు కూడా పారిస్తాననిస్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్‌హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. పదేళ్ల అధికారంలో ఉండి అప్పటి ప్రభుత్వం సీతారామా ప్రాజెక్టు డీపార్ ఇవ్వలేదని, కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్ష నెరవేర్చే సీతారామా ప్రాజెక్టును ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో 80 శాతం, 60 శాతం, 40 శాతం, 20 శాతం పూర్తైన ప్రాజెక్టులను గురించి ప్రాధాన్యత క్రమంలో పూరినత చేస్తామని సీఎం స్పష్టం చేశారు. హరీష్‌రావు... ఖబడ్దార్... అభినందించకపోయినా పర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా, ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

**కేసీఆర్ పదేళ్ల అధికారంలో ఏం చేశాడు... : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశాడని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం ఇల్లాకు నీళ్ల ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెప్తున్నారని మండిపడానదరు. ఆ పార్టీ నేతలు నీళ్ల కోసం ఆందోళన చేయలేదని, నాగార్జున సాగర్ నీళ్ల రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టామని, లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించామన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి అప్పటి ప్రభుత్వం సీతారామా ప్రాజెక్టు డీపీఆర్ ఇవ్వలేదని, కమీషన్ల భాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని, మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్టపరిహారం ఇవ్వకపోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారని, రీ డిజైన్ పేరుతో ప్రాజెక్టు అంచనాల పెంచారన్నారు. కమీషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారని, నాలుగేళ్లుగా పంప్‌హౌస్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదని, ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్‌హౌస్‌లో నీరు పారేలా చేశామన్నారు. కృష్ణా జలాలు రాకపోయినా ఖమ్మం జిల్లాకు



నాగేశ్వరరావు


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హడావుడి ఉన్నా కానీ సీఎం రేవంత్‌రెడ్డి సీతారామా ప్రాజెక్టు ప్రారంభోత్సవం కోసం వచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వం రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టి ఏం చేసిందో చూపించాలన్నారు. పంప్‌హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం మా ప్రభుత్వం పట్టుదలగా చేపట్టిందని, యాతాలకుంట టన్నెల్ పూర్తి చేస్తే సత్తుపల్లి ట్రంక్ పరిధిలోని ఆయకట్టుకు గోదావరి జలాలు అందుతాయని, జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే పాలేరుకు గోదావరి జలాలు అందుతాయన్నారు. రైతు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి శ్రీరామచంద్రుడి పాదాల వద్ద ప్రకటన చేశారని, అది నిజం చేస్తూ వైరా సభ ఏర్పాటు చేశారన్నారు. నాగార్జున సాగర్ నీళ్ల రాని పక్షంలో గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టుకు నీరు అందుతుందని అన్నారు. తక్కువ సమయంలో 70 రోజుల్లో వైరా లింక్ కెనాల్ పూర్తి చేశామన్నారు. ఓ పక్క సాగుకు జీవంగా సాగునీళ్ల మరోపక్క రైతుకు ఊతంగా రైతు రుణమాఫీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సీతారామా ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ కెనాల్ పనులు సకాలంలో పూర్తి చేస్తామని, మేము నీళ్ల చల్లుకోవడానికి రలేదని, ప్రభుత్వం అంటే నిరంతరం అభివృద్ధి ప్రక్రియ అన్నారు. చిల్లర మాటలతో చేసే రాజకీయాలకు విలువ లేదని అన్నారు. కేసీఆర్, హరీష్ ఎందుకు నిధులు కేటాయించలేదని, మీరు కూడా వచ్చి నీళ్లు చల్లుకోండి... నా రాజకీయ జీవిత కల సీతారామా ప్రాజెక్టు అని అన్నారు.

**కమీషన్ల కోసమే మోటార్లు పెట్టారు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

గత ప్రభుత్వంలో కమీషన్ల దండుకునేందుకు మాత్రమే సీతారామా ప్రాజెక్టులో కేవలం మోటార్లు పెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, కోట్ల రూపాయలు దండుకున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. గోదావరి పరివాహక ప్రాంతం నుంచి కృష్ణా పరివాహక ప్రాంతంకు నీళ్ల తరలించే ప్రాజెక్టు కాంగ్రెస్ పేటెంట్ అన్నారు. గత ప్రభుత్వం డీపీఆర్ చూస్తే కేవలం 39 శాతం పనులు చేశారని అన్నారు. గత ప్రభుత్వం కుక్క గోతులు తవ్విందని, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వలేదని ఆరోపించారు. 20 వేల పుస్తకాలు చదివిన పెద్దాయనకు రోళ్లపాడును ఎందుకు పక్కన పెట్టారని ప్రశ్నించారు. ఏం చేయాలో తెలియక అందినకాడికి దోచుకుందామనే ఆలోచనతోనే గత ప్రభుత్వం ఆలోచించి ప్రజలను నట్టేటా ముంచిందని ఆరోపించారు. చేతకాకపోతే రాజీనామా చేయండి అని గత ప్రభుత్వంలో చెప్పిన మీరు... ఇప్పుడు మీ బాగోతం బయటపడుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. అధికార పక్షంలో ఉన్న సమయంలో దొరల పాలన చూపించి ప్రజలకు మేలు చేస్తున్నామని ప్రగల్భాలు పలికారని, కానీ పదేళ్ల పాలన చూసి విస్తు చెందిన వారు తగిన బుద్ధి చెప్పారన్నారు. అందుకే ఖమ్మం జిల్లాలో డిపాజిట్లు కూడా రాకుండా పోయిందని అన్నారు. ప్రజలకు మంచి చేసే వారు ఎవరో తెలుసునని, అందుకే కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- రాష్ట్ర అభివృద్ధిలో అగ్రగామిగా ఖమ్మం
- 2లక్షల 36వేల 160 కుటుంబాలకు గృహజ్యోతి
- 3.38లక్షల రైతు కుటుంబాలకు రూ.5689.20కోట్ల రుణమాఫీ
- రూ.77.05కోట్ల వ్యయంతో 8.69 కి.మీ మేర రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం
- ధరణి స్థానంలో అత్యుత్తమ రెవిన్యూ చట్టం రూపకల్పన
- పోలీస్ పరేడ్ గ్రౌండ్ జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**ఖమ్మం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

ప్రజా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రగతిశీల విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ వల్ల గత 8నెలల కాలంలో చేపట్టిన తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు వెళుతూ, మహిళలు, రైతు సంక్షేమానికి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఖమ్మం జిల్లా అగ్రగామిగా నిలుపుతామని ప్రకటించారు. గురువారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర ప్రగతి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమం గురించి జిల్లా ప్రజలకు వివరించారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్న మనం దేశ, రాష్ట్ర అభివృద్ధిలో క్రీయాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలు ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో 5లక్షల రూపాయల నుంచి 10లక్షల రూపాయలకు వైద్య పరిమితిని పెంచి అమలు చేయడం వల్ల ఖమ్మం జిల్లాలో 15వేల 307 మంది పేదలు చికిత్సలు పొందరన్నారు. నిరుపేదలకు సొంత ఇంటి కల నిజం చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తోందన్నారు. ఈ పథకం కింద ఈ సంవత్సరంలోనే 4లక్షల 50వేల గృహాలు నిర్మించుతామన్నారు. మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం వల్ల ఖమ్మం జిల్లాలో 2లక్షల 32వేల 587 మందికి లబ్ధి జరిగిందని, ఇప్పటి వరకూ 3లక్షల94వేల 753 మంది వినియోగదారులకు 3లక్షల 94వేల 753 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి రూ.1119.71లక్షల సబ్సిడి అందించామని వివరించారు. గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 2లక్షల 36వేల 160 కుటుంబాలకు రూ.40కోట్ల 49లక్షల సబ్సిడి లబ్ధి చేకూరుతోందన్నారు. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు.

ఖమ్మం ప్రభుత్వం వైద్య కళాశాల శాశ్వత భవనాల కోసం ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని బల్లేపల్లి, రఘునాధపాలెం మండల కేంద్రంలోని 40ఎకరాల భూమిని కేటాయించామని, త్వరలోనే భవనాల నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లాలోని సత్తుపల్లి, పాలేరులో నర్సింగ్ కళాశాలలను పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ప్రతి మండలంలో ఇంటిగ్రేటేడ్ పాఠశాలల సముదాయం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, పైలట్ ప్రాజెక్టు క్రింద ఈ సంవత్సరం కొడంగల్, మధిరలో ప్రారంభం చేయనున్నామన్నారు. అన్ని మండలాలో ఇంటిగ్రేటేడ్ పాఠశాలల సముదాయం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల కొరకు ఏన్కూర్ వద్ద రూ.77.05కోట్ల వ్యయంతో 8.69 కి.మీ.మేర రాజీవ్ కెనాల్ నిర్మాణం 7,115 ఎకరాల కొత్త ఆయకట్టు మరియు 1,11,818 ఎకరాల నాగార్జునసాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామన్నారు. రూ.16,692.06లక్షల అంచనాలతో చెక్ డ్యాంలు ఆనకట్ట బ్యాలెన్స్ పనులు, మీడియం ఇరిగేషన్ ఆధునీకరణ పనులు, సాగునీటి వనరుల కాల్వల నిర్వహణ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని వివరించారు. ఖమ్మం పట్టణ ముఖ ద్వారంలో ఉన్న మున్నేరు నదిపై రూ.180కోట్లతో తీగత వంతెన నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని, రూ.3కోట్లతో నేలకొండపల్లిలో భక్తరామదాసు జ్ఞానమందిరం నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ధరణి స్థానే దేశంలోనే అత్యుత్తమ రెవిన్యూ చట్టం రూపకల్పనకు చర్యలు చేపట్టిందన్నారు. నాలుగు గోడలు, నలుగురు మనుషుల మధ్య చట్ట రూపకల్పన చేయకుండా ప్రజామోదం చట్టం కొరకు ప్రజల ముందు ఆగస్టు 2 నుండి ఆగస్టు 23 వరకు వెబ్ పోర్టల్‌లో వుంచి సలహాలు, సూచనల ప్రకారం ఆదర్శవంతమైన రెవిన్యూ చట్టాన్ని తెస్తామని ప్రకటించారు.

# సీఎం సభ సక్సెస్...

- డిప్యూటీ సీఎం, సీఎం సవాళ్లతో దద్దరిల్లిన వేదిక
- రెండు లక్షల రుణమాఫీతో రైతుల్లో ఆనందం
- సీతారామ లింక్ కెనాల్ మూడు పంప్‌లు ప్రారంభం
- సీతారామ పూర్తి ప్రాజెక్టు 2026 ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని ప్రకటన



**వైరా, జులై 15, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఖమ్మం జిల్లా టూర్ విజయవంతమైంది. వైరాలో జరిగిన భారీ బహిరంగ సభ సక్సెస్ అయింది. ముందుగా ములకలపల్లి మండలం పూసగూడెంలో సీతారామ రాజీవ్‌లింక్ కెనాల్ పంపులను ప్రారంభించి, అక్కడ నుండి వైరా చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి వైరాలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. గతంలో భద్రాచలం రాముడు సాక్షిగా ఆగస్టు 15నాటికి రైతు రుణమాఫీ చేసి తీరుతామని చెప్పిన రేవంత్ రెడ్డి ఖమ్మం బహిరంగ సభ వేదిక పై నుండే రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ కింద 18వేల కోటులన విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. వైరా శాసనసభ్యుడు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యమంత్రి కంటే ముందు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు స్థితిగతులు వివరించారు. మూడు పంపు హౌస్‌లను ఉపయోగించుకొని ఏన్కూర్ లింక్ కెనాల్‌ను ఏర్పాటు చేస్తే అతి తక్కువ కాలంలో తక్కువ ఖర్చుతో లక్ష ఇరవై ఐదు వేల ఎకరాల కృష్ణ ఆయకట్టుకు గోదావరి జలాలు తేవచ్చు అనే ఆలోచనతో ముఖ్యమంత్రిని ఆర్థిశాఖ మంత్రిని నీటిపారుదల శాఖ మంత్రిని ఒప్పించి ఈ ప్రాజెక్టును పూర్తి చేశామని తెలిపారు. కేవలం ఎనిమిది కిలోమీటర్ల కాల్వతో 75కోట్ల రూపాయలతోనే రైతుల కల ఈ మేరకు సహాకారం అయిందని తుమ్మల వివరించారు. ఈ కార్యక్రమంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మంజిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు ఎన్ని నిధులు ఖర్చుయినా పూర్తి చేస్తామని ప్రకటించారు. ఖమ్మం జిల్లా ప్రజలు కాంగ్రెస్ పక్షాన నూరుశాతం నిలబడబట్టే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఆయన అన్నారు. ఖమ్మం ప్రజల కోసం తమ ప్రభుత్వం ఏదైనా చేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజల ఆశీస్సులు ఇలాగే ఉండాలని ఆయన కోరారు.

**సీతారామ విమర్శపై చర్చకు రండి – డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

సీతారామ ప్రాజెక్టు సీతారామ లింక్ కెనాల్ ప్రారంభోత్సవంకు సంబంధించి బిఆర్‌ఎస్ నేతలు హరీష్‌రావు, కేటీఆర్ వంటి వాళ్ల చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సీతారామ ప్రాజెక్టు అసలు ప్రారంభించింది ఎవరు అది ఎన్ని నిధులతో ప్రారంభమైంది.టిఆర్‌ఎస్ వచ్చిన తర్వాత ఎన్నివేల కోట్లకు రీడిజైన్ పేరుతో వ్యయాన్ని పెంచారు ఇద వైఎస్సార్ ప్రారంభించిన పథకం లేక కేసీఆర్ మానస పుత్రిక అనే అంశాలపై చర్చకు నీటిపారుదలశాఖ మంత్రితో కలిసి తాను వస్తానని విమర్శలు చేసేవారు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ప్రాణహిత చేవెళ్లతో సహా సీతారామ ప్రాజెక్టులోనూ తక్కువ నిధులతో పూర్తయ్యే ఆయా ప్రాజెక్టులను రీ డిజైన్ పేరుతో అంచనాలు పెంచి ఒక లక్ష 25వేల కోట్లు దోపిడి చేశారి ఆరోపించారు. నిరుపయోగంగా ఉన్న ఆ ప్రాజెక్టు నుంచి లింక్ కెనాల్ ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో రైతులకు సాగునీరు తాగునీరు ఇచ్చే ప్రయత్నం చేస్తుంటే చూసి తట్టుకోలేక పోతున్నారని ఆయన అన్నారు.

**– ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం – పొంగులేటి**

ఖమ్మంజిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన మాటను రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ, నిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఆరు హామీలు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గత పాలకులు సీతారామ ప్రాజెక్టు విషయంలో 23వేల కోట్లకు అంచనా వేయాలని పెంచిన నిధులు దుర్వినియోగం చేయడం తప్ప చేసిందేమి లేదన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15న ముఖ్యమంత్రి చేతుల మీదుగా 2లక్షల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు.





**ఆరు నెలల్లో నీటిపారుదలకు 600 కోట్లు ఖర్చు చేశాం – ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు నెలల్లోనే తమ శాఖ పరిధిలోని నీటిపారుదల రంగానికి 600 కోట్లు ఖర్చు చేశామని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్ని డబ్బులు ఖర్చయినా సీతారామ ప్రాజెక్టును 2026 ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. ఖమ్మం జిల్లా ప్రజలు కాంగ్రెస్ ఎప్పుడు అండగా నిలుస్తారని ఆయన అన్నారు. ఖమ్మంజిల్లాలో వచ్చిన ఫలితాల ద్వారానే ప్రభుత్వం ఏర్పడిందని ఆయన అంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

**– రెండు లక్షల వరకు రుణమాఫీ ఒకేసారి జరగడం చరిత్ర – మంత్రి కోమటిరెడ్డి**

గతంలో కేంద్రంలో మన్మోహన్‌సిర్ ప్రభుత్వం ఉండగా దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ జరిగిందని ఆ తరువాత దేశ చరిత్రలో ఒకేసారి రెండు లక్షల వరకు రుణమాఫీ ఎక్కడ జరగలేదని తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమే చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసిందని జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంత్రుల ప్రసంగాలు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో రైతు రుణమాఫీ కోసం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు గడిచిన మూడు పర్యాయాలు ఎన్నికల్లో టిఆర్‌ఎస్ పార్టీకి ఒక సీటు మాత్రమే ఇచ్చారని ఈ సారి ఎన్నికల్లోనూ అలాగే జరిగిందన్నారు. కానీ గెలిచిన ఆ ఒక్క మిత్రుడు కూడా ఇందిరమ్మరాజ్యంలో భాగస్వామి కావడంతో జిల్లాలో పదికి పది కాంగ్రెస్ గెలుచుకుందన్నారు. ఖమ్మం జిల్లాలో బీఆర్‌ఎస్‌కు మిగిలింది గుండుసున్నా అని ఆయన వ్యాఖ్యానించారు. సీతారామ ప్రాజెక్టుపై చర్చకు రమ్మని డిప్యూటీ సీఎం సవాల్ విసరడాన్ని తాను ఏకీభవిస్తున్నానని అన్నారు.రుణమాఫీ డబ్బు వర్కింగ్ డే రోజు బ్యాంకుల్లోని రైతుల ఖాతాల్లో జమ అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమలో ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, పోట్ల నాగేశ్వరరావు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం, మువ్వా విజయబాబు, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతకుమారి, జిల్లా కలెక్టర్, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామా ప్రాజెక్టు పనుల్లో తట్టెడు మట్టి తీశారా

## గొప్పలు చెప్తున్న సీఎం రేవంత్‌రెడ్డి -ప్రాజెక్టుపై అవగాహన లేకుండా సీఎం మాట్లాడుతున్నారు

## పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు





*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 15 :*
మీ కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామా ప్రాజెక్టు పనుల్లో తట్టెడు మట్టి తీసిందా? ఈ ప్రాజెక్టుపట్ల సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, 90శాతం పనులు పూర్తైంది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. సీతారామా ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా పూసుగూడెంలో సీఎం రేవంత్‌రెడ్డికి మాట్లాడిన తీరు ఈ ప్రాజెక్టుపట్ల ఆయనకు పూర్తి అవగాహన లేదనేదానికి నిదర్శనమన్నారు. జిల్లా రైతులకు సీతారామా ప్రాజెక్టు నుంచి సాగునీరు కావాలని తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్, గత సాగునీటిశాఖ మంత్రి హరీష్‌రావులను ఎప్పుడూ మా జిల్లాకు సాగునీరు కావాలని అడగలేదని తమను ఉద్దేశించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్‌ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తైందో చెప్పాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.8వేల కోట్లు ఖర్చుపెట్టి సీతారామా ప్రాజెక్టు పనులను 90శాతం పూర్తిచేశామని, అది వాస్తవం కాదా అనేదానికి కాంగ్రెస్‌ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. తట్టెడుమట్టి తీయని కాంగ్రెస్‌ప్రభుత్వం మాయమాటలతో రైతులను మభ్యపెట్టాలని చూస్తుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్‌ప్రభుత్వ అబద్ధపు మాయమాటలను గమనిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధిచెప్పడం ఖాయమని అన్నారు. పినపాక నియోజకవర్గ రైతుల కోసం మారెళ్లపాడు ట్యాంకు నిర్మాణానికి స్వయంగా తానే శంఖుస్థాపన చేశానని, అక్కడున్న స్టోన్‌ను చూస్తే తెలుస్తుందన్నారు. మారెళ్లపాడు ట్యాంకు నిర్మాణ పనులు ఎందుకు ఆపారో మీరే అధికారులను అడగండి అని అన్నారు. ఇంకా జిల్లా రైతుల కోసం అదనపు నిధుల మంజూరుకు ఫైలు మీ ఆఫీసులోనే ఉందని, దానిని తెప్పించుకొని అవసరమైన నిధులు మంజూరుచేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి జిల్లా సాగునీళ్ల సంగతేంటని అధికారులను అడగకుండా ప్రాజెక్టుపై అవగాహన లేకుండా గత ప్రభుత్వం పనిచేయలేదని, అక్కడి ప్రజాప్రతినిధిగా ఉన్న నేను అడగలేదనడం ముఖ్యమంత్రి అసమర్థపాలనకు నిదర్శనమన్నారు. జిల్లా రైతుల న్యాయమైన హక్కులను ప్రజల పక్షాన అడిగితే అక్రమంగా అరెస్టు చేసినందుకు మీరు సిగ్గుపడాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాడే కాంగ్రెస్ ప్రభుత్వతీరుపై నిరసన సెగ ఎందుకు వచ్చిందో ఆలోచించుకోవాలన్నారు. జిల్లా ప్రజలకు న్యాయం చేసేవరకు పోరాటం ఆగదని, భవిష్యత్తులో రైతులను ఏకంచేసి పెద్దఎత్తున నిరసన కొనసాగిస్తామని ఆయన తెలిపారు.




**మణుగూరు.పినపాక, కరకగూడెం**

## మహనీయుల స్ఫూర్తితోనే స్వాతంత్ర్య వేడుకలు



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 15 :*
మహనీయుల స్ఫూర్తితోనే స్వాతంత్ర్య వేడుకలు అని ప్రతి ఒక్కరు మహనీయుల సేవలు స్మరించుకుని వారి ఆదర్శంగా తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం కష్ట నష్టాలు ఓర్చి వారి విలువైన జీవితాలు త్యాగం చేశారన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలుచేస్తున్నారని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా రైతురుణమాఫీ చేయడం అభినందనీయమన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. తొలుత పినపాక నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముువ్వన్నెల రెపరెపలు..



*కరకగూడెం,ప్రభాతవార్త:*
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరకగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయెజెండాను ఎగురవేశారు. తహశీల్ కార్యాలయంలో తహశీల్దార్ నాగప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకందామన్నారు అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి. మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు. పాల్గొన్నారు..

# మణుగూరులో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 15 :*
మండలంలో 78వ సాంతత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రతి వాడలో ముువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకులు, అసోసియేషన్లు, యూనియన్ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, నిర్వహకులు, పార్టీల నేతలు, ఆయా పార్టీల, యూనియన్ల నాయకులు, మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు జడ్జి సూరిరెడ్డి, మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం దుర్గం రామచందర్, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, డీఎస్పీ కార్యాలయంలో వి.రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో వి.రాఘవరెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై ప్రసాద్, ఎఫ్ఆర్‌వో కార్యాలయంలో ఉపేందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో కార్యాలయంలో వీరస్వామి, ఆర్టీసీ డిపోలో డీఎం కె.శ్యామ్‌సుందర్, బీటీపీఎస్‌లో సీఈ బి.బిచ్చన్న, పీఏసీఎస్ కార్యాలయంలో అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎఫ్‌డీవో కార్యాలయంలో సయ్యద్ మక్బూద్ మోయివుద్దీన్, మణుగూరు లయన్స్ క్లబ్, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆయా క్లబ్‌ల అధ్యక్షులు, మణుగూరు ఏరియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం, టీబీజీకేఎస్ కార్యాలయం, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎన్‌టీయూసీ కార్యాలయాలతోపాటు ఆయా పార్టీలు, అసోసియేషన్లు, సంఘాల కార్యాలయాల్లో నాయకులు జాతీయ జెండా ఎగురవేసి పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీల సెక్రెటరీలు జెండా ఎగురవేశారు. పలు ప్రైవేటు పాఠశాల నందు విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఆకట్టుకున్నాయి.







యూనియన్ల నాయకులు, విద్యా సంస్థల యాజమాన్యాలు త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఇందులో భాగంగా పినపాక ఎమ్మెల్యే పాయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో, పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో, సీపీఎం, సీపీఐ కార్యాలయాల్లో

## స్వాతంత్ర్యవేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా అంగన్‌వాడీ టీచర్లు

*అశ్వాపురం,ఆగస్టు15,ప్రభాతవార్త.*



మండలంలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలలో మల్లెలమడుగు అంగన్‌వాడీ టీచర్లు జాతీయజెండాను కలిగిన చీరెలను ధరించి కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నేతన్నకు చేయూతనిచ్చేందుకు స్వాతంత్ర్య దినోత్సవవేడుకలలో ధరించేందుకు జాతీయజెండాను పోలిన చీరెలను కావాలనే ఆర్డర్‌చేసి తెప్పించామని వారు తెలిపారు. వేడుకలలో అంగన్‌వాడీ టీచర్లు రెడ్డి అరుణ ఈసంపల్లి నాగమణి రావమ్మ సాహితి దీప్తి పాల్గొన్నారు.

## పది టాపర్లకు నగదు నజరానాలు

*అశ్వాపురం,ఆగస్టు15,ప్రభాతవార్త.*
మండలంలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గతసంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షలలో టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి నాలుగువేల రూపాయల చొప్పున అదే పాఠశాలలో 1989-90సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వవిద్యార్థులు నగదు బహుమతులు అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు కార్యదర్శి జ్యోతిరెడ్డి రెండువేల రూపాయలు నగదు, ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ సర్గం బాలనర్సయ్య రెండువేల రూపాయలు నగదు, 9వ తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థికి లెక్కల ఉపాధ్యాయిని అనురాధ వెయ్యి రూపాయలు, సోషల్ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి వెయ్యి రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు సోలిపురపు గీత కమటం వెంకన్న సింగం శ్రీధర్ పూర్వవిద్యార్థులు ఆవుల రవి సురకంటి ప్రభాకర్‌రెడ్డి కుంట మల్లారెడ్డి మామిడి శ్రీను కమటం సురేష్ కొల్లు రవి రవీంద్రాచారి ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాలను మరవొద్దు

- పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే కూనంనేని
- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయంల్లో జెండా పండుగ
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కొత్తగూడెం/అర్బన్/ టౌన్/ రుద్రంపూర్, ఆగస్టు 15 - ప్రభాతవార్త:

స్వాతంత్ర్య భారతావని కోసం ఎంతో మంది ప్రాణార్పణ చేశారని, వారి త్యాగాలను ఎప్పటికీ మరవద్దని, వారి పోరాట స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,సీపీఐ జిల్లా కార్యదర్శి,



పంచాయతీ కార్యాలయాలు, ఆటో, హమాలీ భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, కార్మిక క్షేత్రాలు, పలు బస్తీలు, గ్రామాల్లో గురువారం జాతీయ జెండాను ఆయన ఆవిష్కఇంచారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ఫహీం, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. కొత్తగూడెం సహకార సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సీఈవో



పాల్గొన్నారు., రుద్రంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం బాలాజీ జెండా ఎగురవేశారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో రుద్రంపూర్, గౌతంపూర్, ఓసీలు, మైన్‌లలో జెండా పండుగ జరిగింది. సత్తుపల్లి జేవీఆర్‌వోసీ, కిస్టారం ఓసీ, సీహెచ్‌పీల్లో పిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలోపంద్రాగస్టు వేడుకలు జరిగాయి. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని జెండా ఎగురవేశారు. పంద్రాగస్టు సందర్భంగా న్యాయవాది మెందు రాజమల్లుకు మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లా కోర్టు భవన సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జెండా ఎగురవేశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు. రుద్రంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో



పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఉత్తమ కార్మికులను సన్మానిస్తున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దిశ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో జెండా పండుగ జరిగింది. యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ జెండా ఎగురవేశారు. ధన్బాద్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో జెండా పండుగ జరిగింది. ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు,



విద్యార్థులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. నాయకులు నోముల రమేష్, సలీం, గొడుగు శ్రీధర్ యాదవ్, మాలోత్ గాంధీలు పాల్గొన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన పంద్రాగస్టు వేడకల్లో యెర్రా కామేష్ జాతీయ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన



వేడుకల్లో రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.





- అక్రమ అరెస్టులు చేయడం సరికాదు



భద్రాద్రి జిల్లాకు సీతారామతో న్యాయం చేయండి అంటూ బీఆర్ఎస్ నాయకులు అడిగేందుకు వస్తే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న నాయకులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బండి విజయభాస్కర్, జలాల్ పాల్గొన్నారు.





















# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త**

మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద, వివిధ సంఘాలు, పలు కూడలిల వద్ద త్రివర్ణపతాకం గురువారం రెపరెపలాడింది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జారె ఆదినారాయణ, మేజర్





పంచాయతీ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ వద్ద, ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ప్రదీప్‌కుమార్, ఎంఇఓ కార్యాలయం వద్ద ఎంఇఓ లక్ష్మి, ఎస్‌టిఓ కార్యాలయం వద్ద, స్త్రీ శక్తి భవనం వద్ద, రింగ్‌రోడ్ సెంటర్‌లో, గాంధీబొమ్మ సెంటర్‌లో, హౌసింగ్ కార్యాలయం, అశ్వారావుపేట సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, నారాయణపురం సొసైటీ వద్ద నిర్మల పుల్లారావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పలు కూడలిలో, మండలంలోని వేదాంతపురం పంచాయతీ కార్యాలయంలో, నారంవారిగూడెం కాలనీ పంచాయతీ కార్యాలయంలో, అనంతారంలో, పాత అల్లిగూడెం, ఊట్లపల్లి, నారాయణపురం, పేరాయిగూడెం, ఆసుపాక తదితర పంచాయతీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా బాధ్యులు జెండా ఆవిష్కరణలు చేసి స్వాతంత్ర్యదినోత్సవ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు పట్టణంలో త్రివర్ణపతాకంతో ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ జెండాలతో వేషధారణలతో ప్రదర్శనలు జరిపారు. అదే విధంగా ప్రెస్‌క్లబ్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరిపి జెండా ఆవిష్కరణలు చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దూబకుంట్ల దుర్గారావు ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో స్వాతంత్ర్య సమరయోధుల గురించి జరిగిన డిబేట్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మండలంలోని వినాయకపురం సెంటర్‌లో లిటిల్‌బర్డ్స్ స్కూల్ ఆధ్వర్యంలో త్రివర్ణపతాకంలో మానవహారం నిర్వహించి గ్రామ పురవీదుల్లో ప్రదర్శన జరిపారు.

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో:**

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో జారె మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పలు త్యాగాలు చేసిన అగ్రజనులను స్మరించుకుంటూ వారిచే మనకు అందించిన స్వేచ్ఛ నిజంగా విలువైనదిగా మలచుకుందామని, ప్రతీ ఒక్కరూ మన దేశాన్ని అగ్రగామి దేశంగా మార్చేందుకు పటిష్ట



సంకల్పంతో పనిచేద్దామని అన్నారు. మనం కలిసి కృషిచేస్తే భవిష్యత్ కోసం ఒక శక్తివంతమైన సుస్థిరమైన భారతదేశాన్ని నిర్మించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, చిన్నంశెట్టి సత్యనారాయణ, రాంబాబు, వేముల భారతి, కేదర్‌నాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో డీన్ డాక్టర్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతీ విద్యార్థి మరియు ఉద్యోగులు వారి యొక్క పనులను గౌరవిస్తూ ప్రస్తుత వత్తిడిని అధిగమిస్తూ జీవనశైలిని మార్చుకోవాలని కోరరాఉ. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా నిర్వహించారు.

## ఏకలవ్య పాఠశాలలో ఘనంగా వేడుకలు

**దమ్మపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలో ్ల గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, తదితర కూడలిల వద్ద జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో, ఎంపిడిఓ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చందా రమేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కిషోర్, అంగన్‌వాడీ కేంద్రాల్లో, గాంధీబొమ్మ , అంబేద్కర్ సెంటర్‌లో, భగత్‌సింగ్ సెంటర్‌లో, ఎంఇఓ కార్యాలయం, ఉన్నత పాఠశాల, సొసైటీ కార్యాలయంలో, కోపరేటివ్ బ్యాంక్‌ల వద్ద జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో అలరించారు. అంకంపాలెం ఏకలవ్య పాఠశాలలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. స్వాతంత్ర్యదినోత్సవం అనేది ప్రతీ



భారతీయుడి గర్వానికి ఆనందానికి సువర్ణావకాశమని అన్నారు. ఆనాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను మనం గౌరవించాలని వారి పోరాటాలతోనే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా జారెను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

## కొత్త లింగాల ఏఈ శ్రీనివాసులుకు ఉత్తమ అవార్డు

**కామేపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**




కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్ శ్రీనివాసులు ఉత్తమ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా ఎంపికై అవార్డును గురువారం స్వీకరించారు. రాష్ట్ర విద్యుత్ సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా "ఉత్తమ ఏఈ" అవార్డు అందుకున్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కామేపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ో రైతు వేదిక, ప్రైమరీ స్కూల్, పండితాపురం అంబేద్కర్ సెంటర్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహ నాయక్ శీలం పుల్లయ్య, భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మంద రవి మోదుగు రాము, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, బానోత్ లక్ష్మ, గుండ్ల వెంకన్న, శీలపాక ఉపేందర్, విద్యార్థులు ఉపాధ్యాయులు, మహిళా సంఘాల నాయకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం





**కామేపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఏ శైల 2023-24వ సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన బానోత్ ఉమాను ఘనంగా సన్మానించారు. గణిత ఉపాధ్యాయుడు శ్రీకాంత్, విజయశ్రీ ఆంగ్ల ఉపాధ్యాయురాలు మణి పెన్ ఒక్కొక్కరు రూ. 1,116చొప్పున బహుమతి ప్రధానం చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి, విద్యాభిమాని సలీం పాఠశాలలకు అత్యధిక మార్కులు వచ్చిన ఉమాకి రూ. 1,116లు అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కొరకు ప్లేట్లను అందజేశారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**దమ్మపేట, ఏజెన్సీ, ఆగస్టు ,15, ప్రభాతవార్త ;**

మల్కారం రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల భవనం వద్ద గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జాతిపితా మహాత్మ గాందీ చిత్రపటానికి నమస్కరించి జాతీయ జెండాను అవిష్కరించి స్థానిక ప్రజలకు, విశ్రాంత ఉద్యోగులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల అశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

***జనసేన పార్టీ అధ్వర్యంలో....***

మండల కేంద్రలో జనసేన పార్టీ అధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిచారు. మండల అధ్యక్షుడు ఎస్. కె. రెహమాన్ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

***గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో......***

స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిచారు. ప్రిన్సిపాల్ మేడిది వెంకట రత్నం జాతీయ జెండాను అవిష్కరించి స్వాతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల చేసిన కృషిని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మేడిది గవరయ్య, దారా మల్లిఖర్జునరావు మాట్లాడుతూ పిల్లలను తీర్చి దిద్దటంలో ఉపాద్యాయులది ముఖ్యపాత్ర అన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటలపోటిలోను, రాత పరిక్షలోను మొదటి, ద్వితీయ ర్యాంకులు సాధించి విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మేడిది రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన తుమ్మల

**దమ్మపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త:**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గురువారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి జిల్లాలోని శాసనసభ్యులకు, పార్టీ ముఖ్య నాయకులకు మరియు కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రేయింబవళ్ళు కష్టపడి సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి నీరు పారేలా చేసిన అధికారులకు కూడా తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో కూడా మీ ప్రేమాభి మానాలు ప్రభుత్వంపై ఉండాలని మీరు ఇచ్చిన స్ఫూర్తితో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తుమ్మల పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి

**కామేపల్లి, ఆగస్టు 15,, ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన నెమలిపురి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు భూక్య బావ్ సింగ్ (45) తమ బంధువు మృతి చెందడంతో అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. అంటూ స్నానాలు చేసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చందాడు మృతునికి భార్య, ఇరువురు పిల్లలు కలరు. పోలీసులు మృతదేహంను బావి నుండి వెలికి తీసేందుకు వారు ప్రయత్నిస్తున్ననే ఉన్నారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కారేపల్లి, ఆగస్టు 15, (ప్రభాతవార్త) :**
మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల తో పాటు గ్రామపంచాయతీలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఆటో యూనియన్లు లలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కారేపల్లి స్వాతంత్ర దినోత్సవం 78వ దినోత్సవ సందర్భంగా కారేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో గురువారం తాసిల్దార్ వి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం



జరిగింది జెండా ఆవిష్కరణ అనంతరం తాసిల్దార్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర కోసం ఎంతో మంది త్యాగమూర్తులు తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు అనంతరం కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేశారు కారేపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బి తిరుపతిరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజారాం, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంపీడీవో రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి కే అజయ్ కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సోనబోయిన సంపత్ కుమార్, పంచాయతీ కార్యాలయంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## మహిళల సమగ్ర అభివృద్దే

**తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి...**

**కారేపల్లి, ఆగస్టు 15,, (ప్రభాతవార్త) :**
మహిళల సమగ్ర అభివృద్దే మహిళా శక్తి లక్ష్యం అని, ప్రతి మహిళ ఐకెపి ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని మండల ఐకెపి ఏపిఎం పెడమర్తి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మహిళా శక్తి యూనిట్ గ్రౌండింగ్ సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ నందు ప్రగతి గ్రామ సమాఖ్య నందు సభ్య సంఘముగు రోజా స్వయం సహాయ సంఘం సభ్యురాలు అనంతారవు అంజలి సంఘము ద్వారా తీసుకున్న లింకేజీ రూపాయలు రెండు లక్షల రూపాయలతో మహిళా శక్తి లో భాగముగా



నూతనముగా ఏర్పాటు చేసుకున్న బట్టల దుకాణాన్ని ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు సీసీ లతో కలిసి ప్రారంభించారు. ఈనంతరం ఏపీఎం మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు అందరూ కూడా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక జీవనోపాధిని ఎంపిక చేసుకుని, ఆదాయం పెంచుకొని లక్షాధికారులుగా మారాలని అలాగే జీవనోపాధి పెంపుదల కొరకు పెద్ద మొత్తంలో ఇవ్వటానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఐకెపి ద్వారా మహిళల అభివృద్ధి కొరకు పెద్ద మొత్తంలో ఇవ్వటానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఐకెపి ద్వారా మహిళల అభివృద్ధి కొరకు ఎన్నో రకాల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి... ఐకెపి ద్వారా బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను మహిళలు సకాలంలో చెల్లించాలని ఏపిఎం అననఆరు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఐకెపి సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నారని వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు అనిల్ కుమారన, చైతన్య, షేక్ సోందు, షేక్ గోసియా పగడాల పుష్ప కుమారి, వెంకన్న, విజయలక్ష్మి, తోటకూరి సింధు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం మీటింగ్లో ట్రై సైకిల్ ఇప్పించండని ఓ వికలాంగుడు ఎండలో ఎదురుచూపు

**ముఖ్యమంత్రి వద్దకు అనుమతించని పోలీస్ అధికారులు...**

**కొణిజర్ల, ఆగస్టు 15,, (ప్రభాతవార్త) :**
మానవ సమాజంలో ఎంతటి వారమైనా కష్టం సుఖాల రావడం సహజం కాని మనముందు ఎవరైనా కష్టంలో ఉన్నారు సాయం చేయండని ప్రాధేయపడితే వారి యెడల జాలిపడి ఎంతోకొంత చేతనైన సాయం చేస్తాము. అట్టి సాయం ఆర్థిక సాయమైనా, మాటసాయమైనా, మరి ఏవిధమైన సాయమైనా సరే కావచ్చు కానీ ఓ వికలాంగుడు పూర్తిస్థాయిలో నడవలేని స్థితిలో ఉండి, ఎవరైనా ఓ ఇద్దరూ కలిసి అతన్ని లేపి మరోచోటికి మార్చి పెడితేనే కదిలగలిగే ఆ వికలాంగుడు, ఎవరైనా సహాయం అందించి ఓ ట్రై సైకిల్ దానం చేస్తే బాగుండనే ఆశతో అతని పక్క గ్రామమైన వైరాలో ఏర్పాటుచేసిన సభకు సాక్షాత్తు ముఖ్యమంత్రి వస్తునానఎనడని తెలుసుకొని, ఎలాగైనా వెళ్లి ట్రై సైకిల్ ఇప్పించదని ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చి కోరిక తీర్చికోవాలనే తపన చివరికి ఆ వికలాంగుడి కోరిక కోరికగానే మిగిలిపోయిన ఘటన గురువారం వైరా ముఖ్యమంత్రి సభలో



చోటుచేసుకున్న ఘటనపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం వివరాల్లోకి వెళితే వైరా మున్సిపాలిటీ పరిధిలో అంతర్భాగంగా ఉన్న గండగలపాడు గ్రామానికి చెందిన పూర్ణకంటి ప్రవీణ్ వయసు 30 అనే వికలాంగుడు నడవలేని స్థితిలో ఉండి వేరే వాళ్ళ సహాయంతో శ్రమకోర్చి సీఎం మీటింగ్కి వచ్చి నేను నడవలేని స్థితిలో ఉన్నాను, నాకు ట్రై సైకిల్ ఇప్పించండని ముఖ్యమంత్రి వినతిపత్రం ఇవ్వడానికి వచ్చాను కావున లోనికి పంపమని అక్కడ ఉన్న పోలీస్ అధికారులను ప్రాధేయపడినా కూడా వారు అనుమతించకపోవడంతో ఈ వికలాంగుడు ఎండలోనే గంటల తరబడి వేచి ఉండినా కూడా ఆ వికలాంగుడిపై కనీసం కనికరం చూపకపోవడమే కాకుండా అగౌరవంగా ఎండలోనే ఉంచిన తీరు ముమ్మాటికీ వికలాంగుని పట్ల ఇంత వివక్ష చూపిస్తున్నారా అని ఎవరికైనా అనిపిస్తుంది చివరికి మీటింగ్ ముగిసింది... ఐనా కూడా ఈ వికలాంగుడు ఎవరైనా నా మీద జాలిపడి చివరి క్షణంలో నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసే అవకాశం ఇస్తారేమోనని వేచి చూసినా కూడా ప్రయోజనం లేకుండా పోయినది కేవలం ఆ వికలాంగుడి చిన్న ట్రై సైకిల్ కోరిక తీరకుండానే వెనుతిరిగాడు ఈ వికలాంగుని బాధ చూసిన కొందరు ప్రజలు అతనిపై జాలిపడి ఇంత అన్యాయమా అంటూ ఎవరైనా వికలాంగుల కొరకు ఎక్కడైనా ప్రత్యేకమైన సీటు రిజర్వ్ చేసి కేటాయించవలసి ఉంటుంది కాని ఇదేం వింత ధోరణి అని అటు అధికారులపై ఇటు నాయకులుపై అసహనం వ్యక్తం చేశారు ఏది ఏమైనా ఆ వికలాంగుని కోరికను మన్నించి సాయం చేయాలనే గొప్ప మానవతావాదులు వారు నాయకులైనా, సాటి ప్రజలైనా ఆ వికలాంగుడైన అభాగ్యుడు కి సాయం అందించి ట్రై సైకిల్ ఇప్పించి తన కోరిక తీర్చాలని వేడుకుంటున్నాడు.

## వడ్డెబోయిన సారథ్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ

**కార్పొరేషన్, ఆగస్టు 15, (ప్రభాతవార్త):**
నగరంలోని 25వ డివిజన్లో పలు వీధులు, చర్చి రోడ్డు, బేబిమూన్ స్కూల్ నందు మద్రిబావి సెంటర్, కుమ్మరిబజార్, అజరయ్య నగర్ కాలనీ వన్టులలో జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన ఇందిరా నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు తుమ్మల, పొంగులేటి, భట్టి సారధ్యంలో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు వారి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, నగర బిసి సెల్ నాయకులు బండారు శ్రీనివాస్, రాకొండే కృష్ణ, అనిశెట్టి గిరి, వడ్డెబోయిన శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, ఏరువ కృష్ణమూర్తి, ఎర్రగుంట ఉదయ్, పల్లెబోయిన నరసయ్య, మైనార్టీ నాయకులు ఖాజా, జానీ, గార్ల వెంకన్న,



మరియాదాస్, కందుకూరు శ్రీను, కందికొండ శ్రీను, గోజే శ్రీను, నగర కాంగ్రెస్ నాయకులు చెల్లా మోహన్‌రావు, పృధ్వి, డివిజన్ పెద్దలు మహంకాళి చంద్రశేఖర్, మారగాని వెంకట్, గుజ్జర్ వెంకన్న, జోత్స్న, ఉమ, మంగమ్మ,సైదాబీ, లతీఫ్, బి.ముంతాజ్, గార్ల మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### ఉత్తమ అటవి అధికారిగా అవార్డు అందుకున్న శిల్ప

**కారేపల్లి, ఆగస్టు 15, (ప్రభాతవార్త) :**



స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా ఉత్తమ అటవీ అధికారిగా కారేపల్లి రేంజ్ పరిధిలోని తాళ్లగూడెం సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న గురువారం డీ శిల్ప ప్రశంసా పత్రం అందుకున్నారు. అటవీ శాఖ అధికారి శిల్ప గతంలో విధులు నిర్వహించిన సత్తుపల్లి రేంజ్ గొల్లగూడెం సెక్షన్ నందు 2023-24 లో అటవీ భూమిని ఆక్రమణదారుల నుండి 14 హెక్టార్లను స్వాధీనం చేసుకొని, అందులో 15,554 వివిధ రకాల మొక్కలు నాటి ప్లాంటేషన్ వేయడంలో విశేషమైన కృషి చేశారు. ఈ విషయమై స్వయాన అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు ఎంపికలో భాగంగా ఖమ్మం జిల్లా నుంచి ఉత్తమ ఫారెస్ట్ అధికారినిగా డి. శిల్పను ఉన్నతాధికారులు నామినేట్ చేసి ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా భద్రాద్రి సర్కిల్ సిసిఎఫ్ భీమా నాయక్ అవార్డును అందజేసేశారు. అవార్డు పొందడం పట్ల శిల్ప ఆనందం వ్యక్తం చేస్తూ తనకు విధుల్లో సహకరించి ఒకరికి కృతజ్ఞతలు తెలిపారు.

### మెరుగైన పాలన అందించాలి

**కారేపల్లి, ఆగస్టు 15, (ప్రభాతవార్త) :**
పాలక ప్రభుత్వాలు స్వార్థ చింతన మాని ప్రజలకు మీదైన పాలన అందించాలని ఏజీ సీఎం ఫాస్టర్ ఎం ఏలియా అన్నారు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏజీసీఎం ప్రార్థన మందిరంలో పాస్టర్ జాన్ వెస్లీ ఆధ్వర్యంలో ప్రార్థన కూడికను నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఏలియన్ మాట్లాడుతూ బ్రిటీష్ వారి పరిపాలను మనకు నచ్చక వారిని దేశం నుండి తరిమికొట్టి పరిపాలన పగ్గాలను చేపట్టామని, కానీ బ్రిటిష్ వారి కబంధహస్తాల బాధ కంటే మన కసాయి పాలకుల స్వార్థ చింతన వల్ల సామాన్య జనాంగానికి కలిగే కీడు ఎన్నో రెట్లు అధికమని అన్నారు. మరి ఆలాంటప్పుడు స్వాతంత్రానికి అర్థమేముంది. దానికి తాపత్రయ పడటం వల్ల ఒరిగేదేముందని మునుపటి కంటే మన పరిస్థితి దయనీయమేగాని, మెరుగు ఏ మాత్రము కాదు చేయకూడని వాటిని చేసి హక్కును సాధించడం స్వాతంత్ర్యం కాదు చేయకూడని వాటిని చేసి హక్కును సాధించడం స్వాతంత్ర్యం కాదు అది దౌర్జన్యం చేయవలసినవి చేయడం చేయకూడనవి మానడం నిజమైన స్వాతంత్రం మనిషి చేయకూడని వాటిని చేస్తూ చేయవలసినది చేచకపోవడం వల్ల ప్రశాంతత కరువై పరితపిస్తూ ఉన్నాడన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు సత్యపాల్, థామస్, బెన్నీ, సంగం పేట తదితరులు పాల్గొన్నారు.

### రైతు రుణ విముక్తిని చేస్తున్న సీఎం రేవంత్

**కారేపల్లి, ఆగస్టు 15,, (ప్రభాతవార్త) :**
రైతులను రుణవిముక్తి చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభిమానాన్ని చూరగొంటున్నారని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం సొసైటీ కార్యాలయంపై మువ్వన్నెల జెండాను ఆయన అవిష్కరించారు. గత పాలకుల తీరుతో రైతు అప్పులతో కూరక పోయారన్నారు. కారేపల్లి సొసైటిలో రెండు విడుతలలో 982 రైతులకు 3.58 కోట్లు మాఫీ వచ్చిందన్నారు. వారిలో 650 మంది రైతులకు రూ. 2.60 కోట్లు తిరిగి రుణాలు ఇప్పించామన్నారు. గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవడటానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్వర ప్రయోజనం కోసం ప్రభుత్వం దృష్టిసారించి విజయం సాధించిందన్నారు. సొసైటీల ద్వారా నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందిస్తూ రైతు సేవలో నిమగ్నమయ్యేలా చేశారన్నారు. సొసైటీల ద్వారా మరిన్ని సేవలు ప్రజలకు చేయబోతున్నట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, డైరక్టర్లు ఇల్లంగి పాప, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, మధ్యాహ్నపు శ్రీను, కార్యదర్శి బల్లు హన్మంతరావు, రైతులు కాపా చంద్రశేఖర్, ఈ సాల బచన్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**సత్తుపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలలు,స్వచ్ఛంధ సంస్థలు, ప్రముఖ రాజకీయ పార్టీ నేతల విగ్రహాల వద్ద గురువారం మువ్వన్నెల జెండాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు ఎగరవేశారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలోని 100 అడుగుల జెండాను మరియు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద, అదే విధంగా క్యాంపు కార్యాలయం, పార్టీ కార్యాలయం వద్ద ఆటో స్టాండ్ పలు చోట్ల ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. అదే విధంగా పట్టణంలోని నీటి పారుదలశాఖ కార్యాలయంలో, రాష్ట్ర నీటిపారుదల సంస్థ అభివృద్ధి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు జెండా ఆవిష్కరించారు. అదే విధంగా స్వాతంత్ర సమర యోధుల విగ్రహాల వద్ద వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సీహెచ్. నాగేశ్వరరావు, రవాణా ప్రాంతీయ కార్యాలయంలో బ్రేక్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్టీసి డిపోలో డిఎం యు. రాజ్యలక్ష్మి,కల్లూరు ఏసిపి కార్యాలయంలో ఏసిపి అనిశెట్టి రఘు, పోలీస్ స్టేషన్‌లో సిఐ టి. కిరణ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, విద్యుత్‌శాఖ కార్యాలయంలో డిఈ రాములు, సింగరేణి జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టులలో ప్రాజెక్టు అధికారులు ప్రహ్లాద్, ఎంవి. నర్సింహారావు, గంగారం గిరిజన బెటాలియన్‌లో కమాండెంట్, పిజె.పిసి చటర్జి పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ రవిబాబు, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్స్, సిబ్బంది పాల్గొన్నారు. వీరితో పాటు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, పింగలి శామ్యుల్, గోలి శ్రీనివాసరెడ్డి, ఉడతనేని అప్పారావు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# వైరా సిఎం సభకు భారీగా తరలివ వెళ్లిన జనం





**సత్తుపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లా రైంతాంగానికి ప్రభుత్వం గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు లిఫ్టు ద్వారా అందించాలని ప్రభుత్వం నిర్మించిన ఈ ప్రాజెక్టును గురువారం ప్రారంభించడానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌ల పిలుపు మేరకు నియోజకవర్గం నుండి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ముందుగా ములకలపల్లి వద్ద ఏర్పాటు చేసిన సీతారామ లిఫ్ట్ పంప్ హౌస్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి అనంతరం జిల్లాలోని వైరా వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల నుండి వెయ్యి ట్రాక్టర్లతో రైతులు తరలి వెళ్లారు. అదే విధంగా ప్రైవేటు బస్సులు, లారీలు, ట్రాక్టర్‌లతో ర్యాలీగా వైరా సిఎం బహిరంగ సభకు తరలి వెళ్లడం జరిగింది. నియోజకవర్గంలోని వేంసూరు, సత్తుపల్లి మండలాల వారు కార్లు, లారీలు, ద్విచక్ర వాహనాలతో, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాల వారు పెద్ద ఎత్తున ట్రాక్టర్‌లతో ఈ బహిరంగ సభకు ర్యాలీగా వెళ్లడం జరిగింది. ర్యాలీగా వెళ్తున్న ఈ వాహనాలకు అగ్ర భాగాన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, పింగలి శామ్యుల్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, పలువురు అగ్రభాగాన ఉండగా, ఈ భారీ వాహన ర్యాలీ సిఎం సభకు తరలి వెళ్లింది.

# సీఎం చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు అందుకున్న పూనాటి



**తల్లాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త** పోలీస్‌శాఖలో వివిధ విభాగాల్లో పనిచేసి, మియాపూర్ ఏసిపిగా విధులు నిర్వర్తిస్తున్న పూనాటి నరసింహారావుకు స్వాతంత్ర్య వేడుకల్లో ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం డిజిపి కార్యాలయంలో అందుకున్నారు. తల్లాడకు చెందిన నరసింహారావు సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో 1983-84 సంవత్సరంలో పదవ తరగతి చదివారు. నరసింహారావు సోదరుడు వెంకటేశ్వరరావు అదే బ్యాచ్‌లో చదివి ఖమ్మంలో ఎన్ఎస్‌పి క్యాంపస్‌లో ఉన్న పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. నరసింహారావు 1995లో ఎస్సైగా విధుల్లో చేరి వరంగల్ జిల్లాలో వివిధ స్టేషన్లలో పనిచేసి, 2004లో కఠిన సేవా అవార్డు అందుకున్నారు. అలాగే 2007లో నర్సంపేటలో పనిచేస్తూ అంతరిక్ సేవ అవార్డుకు ఎంపికయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జనగాం, నిర్మల్‌లో సిఐగా పనిచేసి, ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న పూనాటి ప్రస్తుతం హైద్రాబాద్‌లోని మియాపూర్ ఏసిపిగా పని చేస్తున్నారు. మొదటి నుంచి కూడా ముక్కుసూటిగా వ్యవహరించడం, పోలీస్ విభాగంలో ఎవరితో ఎంత వరకు ఉండాలో అంత వరకు ఉండటం, ఉన్నతాధికారుల్లో కూడా పూనాటికి మంచి గుర్తింపు ఉంది. దీంతో ఉన్నతాధికారులు పూనాటి సేవలను గుర్తించి ఇండియన్ పోలీస్ మెడల్‌కు ప్రతిపాదనలు పంపడంతో అవార్డు దక్కడం పట్ల పూనాటి మిత్రులు డి. రామ కోటంరాజు, బొడ్డు రామలక్ష్మణ్ అభినందనలు తెలిపారు.

**పలువురు హర్షం....**

తల్లాడ నివాసి పూనాటి నరసింహారావుకు గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇండియన్ పోలీస్ మెడల్ సీఎం చేతుల మీదుగా అందుకోవడంతో మిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. చదువుకునే రోజుల్లోనే తమతో తక్కువ మాట్లాడే వారని, ఖాళీ సమయాల్లో పొలం వద్దకు వెళ్ళే వారని బాల్యమిత్రులు గుర్తు చేశారు. పూనాటి ఇండియన్ పోలీస్ మెడల్ సాధించడం ద్వారా తల్లాడ ప్రతిష్ఠను హైద్రాబాద్‌లో స్థాయిలో ఇనుమడింపజేసిన పూనాటికి భవిష్యత్తులో మరెన్ని అవార్డులు రావాలని ఆశిద్దాం.

# నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా వెన్నపూసల ఖరారు..

**-త్వరలో అందనున్న నియమాకం ఉత్తర్వులు**

**నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి నామినేటెడ్ చైర్మన్‌గా కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన కాంగ్రేస్ నాయకుడు వెన్నపూసల సీతారాములు పేరు దాదాపు ఖరారైనట్లు తెల్సింది. త్వరలో మార్కెట్ కమిటి పాలకర్గం నియామకం ఉత్తర్వులు అందే అవకాశం ఉన్నది. ఈ కమిటి వైస్‌చైర్మన్‌గా కొండపర్తి సురేష్ (చేగొమ్మ),సభ్యులుగా మీసా నాగేశ్వరరావు (బోదుల బండ), సూరేపల్లి రవి (చెరువు మాధారం), చిట్టూరి అచ్చయ్య (కొంగర), భూక్య సీత్యా నాయక్ (మంగాపురంతండా), మొక్క ఉపేందర్ (జీళ్ళచెరువు), బాణోత్ బొంగనాయక్ (చంద్యా తండ), కంచర్ల సురేందరరెడ్డి (నాయకన్‌గూడెం), చాట్ల సత్యనారాయణ (గట్టుసింగారం), తిప్పని సరోజిని (పెరికసిం గారం), బాణోత్ సల్దానాయక్ (కోక్యాతండా), ట్రేడర్‌లుగా గెల్లా రామ్మోహనరావు (నేలకొండ పల్లి), ఎండి.రంజాన్‌అలీ, చెన్నారం పిఏసిఎస్ చైర్మన్ వందనపు నాగేశ్వరరావు పేర్లుతో ప్రతిపాదనలు సిద్ధమైనట్లు తెల్సింది.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త** కల్లూరులో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో అధికారులు, అనధికారులు, ప్రత్యేక అధికారులు కార్యాలయాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై షాకీర్, పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, పంచాయితీ రాజ్ కార్యాలయంలో రాంబాబు, ప్రభుత్వాసుపత్రిలో రమేష్, విద్యుత్ శాఖ కార్యాలయంలో గణేష్, ఐకెపి కార్యాలయంలో నిర్మల, రైతు వేదికలో దీపిక, ఎంపిడిఓ కార్యాలయంలో చంద్రశేఖర్, పశు వైద్యశాలలో మమత, తహశీల్దార్ కార్యాలయంలో పులి సాంబశివుడు, మార్కెట్ కమిటి కార్యాలయంలో భాగం నీరజ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మహమ్మద్ ఖాజామొహిద్దీన్, గురుకుల కళాశాలలో శ్రీదేవి, ఐసిడిఎస్ కార్యాలయంలో ఆనందబాబు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నివేదిత, జూనియర్ కళాశాలలో శ్రీనివాసరావు తదితరులు పాల్గొని జాతీయ పతాకావిష్కరణలు చేసి, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన సేవలను స్మరించారుకున్నారు. ఈ కార్యక్రమాలలో పలు శాఖలకు చెందిన అధికారులు, పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రాలు అందుకున్న ఉత్తమ ఉద్యోగులు





**కల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త** కల్లూరు ఆర్డిఓ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, సాంకేతిక సహాయ అధికారిగా పనిచేస్తున్న ఉజ్వల్, ఆఫీస్ సబార్టినేట్‌గా పనిచేస్తున్న కుతుబుద్దీన్‌లు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిని ఆర్డిఓ రాజేంద్ర, కార్యాలయ అధికారులు వెంకటేశ్వరరావు, రమేష్, కృష్ణయ్య తదితరులు అభినందించారు.

## ఉత్తమ ఉద్యోగులుగా డాక్టర్ పృధ్వి కృష్ణ, రవికుమార్



**పెనుబల్లి, ప్రభాతవార్త** పెనుబల్లి సిహెచ్‌సి అనస్థియన్ డాక్టర్ పృధ్వి కృష్ణ, పిహెచ్‌సి లంకా సాగర్ హెల్త్ అసిస్టెంట్ రవికుమార్‌లు గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్నారు. సిహెచ్‌సి, పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది, అభినందనలు తెలిపారు.

## గంగారం నుండి తరలిన జనం

**సత్తుపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** వైరాలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌ల పిలుపు మేరకు యువ నాయకడు దాసరి మధు మోహన్‌రెడ్డి (మధుబాబు) అనుచరులు పోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, రాంబాబు, కన్నారావుల ఆధ్వర్యంలో గంగారం నుండి పెద్ద ఎత్తున సిఎం సభకు తరలివెళ్లారు. కిష్టారం గ్రామంలో సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు ఆధ్వర్యంలో లారీలు ద్విచక్ర వాహనాల ద్వారా బహిరంగ సభకు తరలి వెళ్లడం జరిగింది.

# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

***నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:***
78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం నేలకొండపల్లి మండలం నందు అత్యంత ఘనంగా నిర్వహించారు. వివిద ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల నందు జాతీయ త్రివర్ణ పతాకాల ఆవిష్కరణలు వేడుకగా జరిగాయి. నేలకొండపలి ్ల మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో యం.యర్రయ్య, స్ధానిక మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇంచార్జ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, స్ధానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ నందు ఎంపిడివో, గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్ యం.యర్రయ్య, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద వ్యవసాయ మార్కెట్ అధికారి జి.భాస్కరరావు, నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్ నందు ఎస్సై పి.సంతోష్, సబ్‌ట్రెజరరీ కార్యాలయం వద్ద ఎస్‌టివో షేక్.అబ్దుల్‌హఫీజ్, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ కే.రామరావు, స్ధానిక పిఎస్సార్ సెంటర్ నందు టిడిజేఏసి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మండల





కాంగ్రేస్ పార్టీ కార్యాలయం వద్ద ఆకార్యాలయం ఇంచార్జ్ రాయపూడి నారాయణరావు జాతీయ జండాలను ఎగురవేసారు. అలాగే, వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని వాసవి క్లబ్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఎగురవేసారు. పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి, చెన్నారం,బోదులబండ, రాజేశ్వరపురం పిఏసిఎస్‌ల వద్ద ఆయా సంఘాల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, వందనపు నాగేశ్వరరావు, అనంతు కాశయ్య, తన్నీరు కృష్ణమూర్తి జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగురవేసారు. అలాగే, స్ధానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, ప్రభుత్వ హస్పిటల్ వద్ద, ప్రొహిభిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు, ఎస్‌బిహెచ్, ఆంధ్రా బ్యాంక్, ఎన్‌జిబి బ్యాంక్ వద్ద, వివిద స్వచ్ఛంద సంస్ధలు, ఆటో కార్మిక సంఘాలు, ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ ్స అసోసియేషన్ ఆధ్వర్యంలోను జాతీయ త్రివ ర్ణ పతాకాలను ఎగుర వేసారు. అంతేకాక, మండలంలోని వివిద గ్రామపంచాయతీ కార్యాలయాలు, పలు ప్రయివేట్ కార్యాలయాలు, అనేక కూడళ్ళలోను, వివిద సెంటర్‌ల వద్ద పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు జాతీయ జండాలను ఎగురవేసారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేసారు.

## నేలకొండపల్లిలో హైవే రోడ్డు నుంచి ఎగ్జిట్, ఎంట్రీ ఇచ్చేంత వరకు పోరాటం

***నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:***
కోదాడ టూ ఖమ్మం నేషనల్ హైవే రోడ్డు పైకి వాహనదారులు వెళ్ళి వచ్చేందుకు నేలకొండపల్లి గ్రామం వద్ద ఎంట్రి, ఎగ్జిట్‌కు అనుసంధానంగా అప్రోచ్‌రోడ్డు ఏర్పాటు చేసేంత వరకు నిరంతరం పోరాటం సాగించాలని అఖిలపక్ష ఉద్యమ పోరాట కమిటికి చెందిన సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, యలమద్ది లెనిన్, బిఆర్‌ఎస్ మండల నాయకుడు ఎండి వాజిద్, గొలుసు రవి, భూక్య సుధాకర్, సామాజిక వేదిక కన్వీనర్ జిల్లా కన్వీనర్ మొగరపు రోశయ్య, మండల కాంగ్రేస్ నాయకులు కొమ్మూరి నరేష్, పచ్చా కృష్ణారావు పిలుపు నిచ్చారు. నేషనల్ హైవే పైకి అప్రోచ్‌రోడ్డు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేసారు. 'భూములు మావి-రహదారులు అదానివి' 'ఇదెక్కడి అన్యాయం' అంటూ వివిద రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక వేదిక ఆధ్వర్యంలో సిపిఎం, బిఆర్‌ఎస్, కాంగ్రేస్, ఎమ్మార్పీఎస్, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు ఎండి వాజిద్, మొగరపు రోషయ్య, కొమ్మూరి నరేష్, పచ్చా కృష్ణారావు, ముక్తవరపు కిశోర్, అబ్దుల్, ఎండి సత్తార్, కట్టెకోల వెంకటేశ్వర్లు గురువారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసన దీక్షకు సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రామకృష్ణ, బిఆర్‌ఎస్ మండల నాయకులు భూక్యా సుధాకర్, గొలుసు రవి, ఎమ్మార్పీఎస్ నాయకుడు మాదాసు వెంకన్న, జర్నలిస్టు లిక్కి హనుమంతరావు తదితరులు తమ మద్దతును, సంఘీబావం తెలిపారు.

## దివ్యాంగుల చట్టాన్ని అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేయాలి

***నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:***
దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీస్ కమీషనర్ చర్యలు చేపడుతున్నట్లు వెంటనే ప్రకటించాలని, లేనియెడల ఈ నెల 17వ తేదీ నుంచి ఆమరణదీక్ష చేపట్టనున్నట్లు టిడిజేఏసి అధ్యక్షుడు పివి చలమయ్య వెల్లడించారు. దివ్యాంగుల ఆత్మ గౌరవంను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్‌ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి 9వ రోజుకు చేరాయి. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. దీక్షా శిభిరం వద్ద జాతీయ జండాను టిడిజేఏసి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు ఎగురవేసారు. ఈ నిరసన దీక్షా శిభిరంను ముస్లీమ్ సోదరులు ఎండి వాజిద్, సత్తార్, మాంగాపురంతండా మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, కాంగ్రేస్ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు కొంచెం ఉప్పలయ్య, మరికంటి నాగేశ్వరరావు, కృష్ణ, కోటి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ నిరసన దీక్షా శిభిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, కార్యదర్శి చిర్రా బిక్షం, సంఘం నాయకులు ఎర్రం రామారావు, భాస్కరరావు, ఆకం లక్ష్మి, కొరివి వీరన్న, నాగేశ్వరరావు, పేరాల స్వామి, పిల్లి నాగరాజు, వీరబాబు, గోవిందరావు, పుల్లయ్య పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

***బోనకల్, ఆగస్టు 15,, ప్రభాతవార్త :***
78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో అనిశెట్టి పున్నం చందర్, పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లకావత్ రాజు, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ కడగండ్ల మధుబాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని సర్వశుద్ధి సరిత, ఐకెపి కార్యాలయంలో మందా రేఖ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నళిని శ్రీ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రాణి, బాలికల గురుకుల పాఠశాలలో పాసంగులపాటి పద్మావతి, బాలుర గురుకుల పాఠశాలలో లింగం జ్యోతిర్మయి, విద్యుత్ కార్యాలయంలో దొండేటి ఉమా మహేశ్వరరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేముల స్రవంతి నీటిపారుదుల, ఆయకట్టు అభివృద్ధి శాఖ కార్యాలయంలో తమ్మారపు వెంకటేశ్వర్లు, పశువుల ఆసుపత్రిలో ఎర్రగుంట్ల అన్వేష్, బోనకల్ పంచాయతీ కార్యాలయం దామల్ల కిరణ్, సహకార సంఘం కార్యాలయం నందు చావా వెంకటేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద, బోనకల్ జగ్గయ్యపేట, బోనకల్ చోప్పకట్లపాలెం, బోనకల్ ఖమ్మం ఆటో స్టాండ్ లో వద్ద ఎస్సై కడగండ్ల మధుబాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాలవద్ద కార్యదర్శులు, ప్రైవేటు పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో దొండపాటి నాగేశ్వరరావు, యంగల ఆనందరావు, s గాలి దుర్గారావు, గుగులోతు రమేష్, భూక్య సైదా నాయక్, తెల్లాకుల శ్రీనివాసరావు, బసవోజు కృష్ణ కుమారి, పోటు వెంకటేశ్వర్లు, షేక్ మౌలాలి, వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, ీద్దనపూడి పద్మలత, గుగులోతు లక్ష్మణ్, మండల పరిషత్ కార్యాలయ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## వయనాడ ప్రజల సహాయార్థం విరాళాలు సేకరణ

***నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:***
తుఫాన్ వరదల బీభత్సంతో సర్వకోల్పోయి నిరాశ్రయులైన కేరళ రాష్ట్రం లోని వయనాడ ప్రజల కుటుంబాల సహాయార్థం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు గురువారం నేలకొండపల్లి నందు ఇంటింటికి తిరుగుతూ విరాళాలు సేకరించే కార్యక్రమం చేపట్టారు. వ్యాపార, వాణిజ్య దుకాణాలకు వారు వెళ్ళి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, నాయకులు యలమద్ది లెనిన్ , మన్నె లింగారావు, మన్నె యశ్వంత్‌కుమార్, సామాల మల్లిఖార్జునరావు, నాగవెల్లి తిరపయ్య, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల్లో పతాకావిష్కరణలు

***కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త :***





కామేపల్లిలో 78వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకొని వాడవాడల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.వేడుకల విశిష్టతను వివరించారు.ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో జి.రవీందర్, రైతు వేదిక,స్ధానిక పంచాయితీ కార్యాలయంలో ఏవో బి.తారాదేవి, హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, గోపాలపురం పాఠశాలలో హెచ్ఎం ఎం.లక్ష్మయ్య, గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్.లలితకుమారి,పీహెచ్‌సీలో డాక్టర్ నెల్లూరి చందన జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.అదే విధంగా ఇందిరా గాంధీ సెంటర్‌లో మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్,మహాత్మాగాంధీ సెంటర్‌లో ఎర్ర తిరుపతిరావు,రాజీవ్ గాంధీ సెంటర్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,బిఆర్ఎస్ దిమ్మె వద్ద గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు,స్వామి వివేకానంద సెంటర్‌లో బీజేపీ మండల అధ్యక్షులు జర్పుల రామారావు,ఆర్కేపురం పాఠశాలలో హెచ్ఎం ఎం.రత్నకిరణ్, హైస్కూల్‌లో హెచ్ఎం ఎ.శైల, కళాశాలలో ప్రిన్సిపాల్ జి.విద్యాసాగర్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,కామేపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం బి.యశోద పతాకాలను ఆవిష్కరించారు.ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో ఎంపీవో ప్రభాకర్‌రెడ్డి, ఆర్ఐ సక్రు నాయక్,ఏపీవో అద్దంకి శ్రీరాణి,పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్,బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,మాజీ ఎంపిటిసి దొడ్డిగర్ల సుందరం,మాజీ సర్పంచ్ అజ్మీర రాందాసు నాయక్,అజ్మీర రాజు నాయక్,మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య,గండమాల చందర్‌రావు,అజ్మీర కుమార్,గ్రామ పెద్దలు కేసగాని తిరపతయ్య,కేసగాని నాగయ్య,సిఐవో గాదె నాగయ్య, పోలూరి



రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, కోటగిరి రాము,కొర్రా రాములు,భూక్యాశ్రీనునాయక్,ప్రముఖ కాంట్రాక్టర్ రామల్ల రామమూర్తి,జల్లి ంా వ ు ల ు , బ. ్ా కా ్య సీతారాములు,ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్,ఏఇవో బి.శ్రీకన్య తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా పాతలింగాలలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,పండితాపురంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్,పోలీసు స్టేషన్‌లో ఎస్సై బి.సాయికుమార్,ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో ఎన్.దయామణి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు,దేశభక్తి గేయాలు అందర్నీ ఎంతగానో అలరించాయి.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యత

## సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌజ్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి

## గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

**ములకలపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యతనిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌజ్‌లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అదే విధంగా సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను సిఎం ఆవిష్కరించడం జరిగింది. తొలి పంప్‌హౌజ్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించగా కమలాపురంలో మూడో పంప్‌హౌజ్‌ను ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ళు అధికారంలో ఉన్న అప్పటి ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ డిపిఆర్‌నే ఇవ్వలేదని, కమీషన్‌ల భాగోతం బయట పడుతుందనే అలా చేయలదేని సిఎం ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తుంటే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నానని ఎన్ని ఒత్తిళ్ళు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు అధిక ఇస్తున్నామన్నారు. కెసిఆర్ పదేళ్ళు అధికారంలో ఉండి రూ.1.80లక్షల కోట్లు ఖర్చుపెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదన్నారు. కెసిఆర్, హరీష్‌రావులు బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదన్నారు. నాగార్జున సాగర్ నీళ్లు రాకపోయినా గోదావరి జలాలలో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టామని ఈ లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించామని అన్నారు.





### తక్కువ సమయంలో వైరా లింక్‌కెనాల్ పూర్తిచేశాం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తక్కువ సమయంలో వైరా లింక్ కెనాల్‌ను 70రోజుల్లో పూర్తిచేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల హడావడి ఉన్నా సిఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కోసం వచ్చారని అన్నారు. పంప్‌హౌజ్ మోటర్లు పాడవకుండా సద్వినియోగం కోసం మా ప్రభుత్వం పట్టుదలగా చేపట్టిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి ప్రక్రియతో పనులు చేపడుతుందని అన్నారు. ఓ పక్క సాగుకు జీవంగా సాగునీళ్ళు మరోపక్క రైతుకు ఊతంగా రుణమాఫీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నా రాజకీయ జీవిత కల సీతారామ ప్రాజెక్ట్ అని సిఎం సహకారంతో సీతారామ ప్రాజెక్ట్‌ను పూర్తిచేస్తామని అన్నారు.

### గత ప్రభుత్వం డిపిఆర్ చూస్తే 39శాతం పనులు చేశారు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గత ప్రభుత్వం డిపిఆర్ చూస్తే 39శాతం పనులు చేశారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గోదావరి పరివాహక ప్రాంతం నుండి కృష్ణా పరివాహక ప్రాంతంకు నీళ్ళు తరలించే ప్రాజెక్ట్ కాంగ్రెస్ పేటెంట్ అని అన్నారు. కమీషన్‌ల కోసం మోటర్‌లు పెట్టారని, కుక్క గోతులు తవ్వారని, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వలేదని గతప్రభుత్వంపై ఆరోపించారు. 80వేల పుస్తకాలు చదివిన పెద్దాయనకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో రిజర్వాయర్ నిర్మాణం చేయలదేని ఎద్దేవా చేశారు. తన చేతుల మీద శంకుస్థాపన చేసిన రోళ్ళపాడును గత ప్రభుత్వంలో పెద్దాయన పక్కన పెట్టారన్నారు. ఏది ఏమైనా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## ఐటిడిఏలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## పట్టణంలో పలు చోట్ల జాతీయ పతాకావిష్కరణ

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఐటిడిఏలో స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. జాతీయ ఉద్యమాన్ని, స్వాతంత్ర్య పోరాటాన్ని వీరుల త్యాగాలను గుర్తు చేశారు. గిరిజన సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు పీవో అందజేశారు.

### భద్రాచలం పట్టణంలో ఎగిరిన మువ్వన్నెల జెండ

భద్రాచలం పట్టణంలోని పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పతాకావిష్కరణ గావించి జాతీయ ఉద్యమం గురించి తెలియజేశారు. స్థానిక ఇండస్ట్రీరియల్ ఏరియా, డాక్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన తదితర కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈవో రమాదేవి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి జాతీయ పతాకావిష్కరణ చేశారు. పాఠశాలలో ప్రిన్సిపల్ రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, టీచర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు. లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో డైరెక్టర్‌లు మాగంటి ప్రసాద్‌బాబు, మాగంటి రమేష్‌బాబుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్‌పాల్స్ స్కూల్‌లో మొక్కలు నాటారు. పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యాజమాన్యం అబ్రహం, రాధామంజరి తదితరులు పాల్గొన్నారు. టీఎన్‌జీవో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డెక్కా నరసింహారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గగ్గూరి బాలకృష్ణ, నర్సింహారావు, అపర్ణ తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రామలింగేశ్వరరావు, సెక్రటరి సీతారామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ మండల పార్టీ నాయకులు అకోజు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీజేపీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బస్టాండ్ సెంటర్‌లో జాతీయ జెండాను బీజేపీ నాయకులు కుంజా ధర్మ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ములిశెట్టి రామ్మోహన్‌రావు, నాగబాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.కే.జాన్‌మిల్టన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ హావీల, సీపీడీసీ సెక్రటరి బూసిరెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రమ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. భద్రాద్రి మహిళా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నందూరి అనురాధ, సీహెచ్ డా.స్పందన, పద్మ, నర్మద తదితరులు పాల్గొన్నారు. భద్రాచలం ఆర్టీసీ డిపోలో మేనేజర్ తిరుపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.









# సమిష్టిగా పని చేద్దాం

## సింగరేణి సంస్థను అగ్రభాగాన నిలుబెడదాం

## మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 15 :**

సమిష్టిగా పని చేసి సంస్థకు, దేశ ప్రగతికి పునరంకితమై సింగరేణి సంస్థను అగ్రభాగాన నిలుపుదామని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. సింగరేణి సంస్థ సీఅండ్‌ఎండీ దిశానిర్దేశంతో సింగరేణి సంస్థ రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి చేస్తుందని, విద్యుత్ ఉత్పాదకత కేంద్రాల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ విజయవంతంగా దూసుకుపోతుందన్నారు. మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తిలో మరిన్ని రికార్డులు సాధించాలని ఇందుకు సమిష్టి కృషి చేయాలన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్, సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, కేపీయూజీ మైన్ ఏజెంట్ వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు పుల్లారావు, కృష్ణంరాజు, డీవైపీఎం అవినాష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, డి.రామేశ్వరరావు, సేవా సెక్రెటరీ షాకీరాబేగం, పీఏటూజీఎం రాంబాబు, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.





# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 15 - ప్రభాతవార్త:
మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. సంజయ్‌నగర్‌లో కూరా శ్రీధర్ షాపు ఎదుట జరిగిన వేడుకల్లో దారా రమేష్, తెల్లాకుల డైమండ్‌రావు, వేమిశెట్టి శ్రీనివాస్, శ్రీరాములు, చారుగుండ్ల వెంకట నాగేశ్వరరావు, కూరా శ్రీధర్‌లు పాల్గొని జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కొత్తగూడెం 14వ వార్డులో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఎంఏ రజాక్ జెండా ఎగురవేశారు.







## - ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా

పంద్రాగస్టు సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. గురువారం ఐటీడీఏ భద్రాచలంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫైజ్ మొహినుద్దీన్, కాంతమ్మ, సావిత్రి, డాక్టర్ శ్రావణ్‌కుమార్, శ్రీధర్, నాగ మాధవీలత, రాజ్యలక్ష్మీలు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు



బూర్గంపాడు, ఆగస్టు 15 - ప్రభాతవార్త:
పంద్రాగస్టు సందర్భంగా ప్రగతి మైదాన్‌లో జరిగిన వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజుల చేతుల మీదుగా ఉత్తమ అధికారులు అవార్డులను అందుకున్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఏఈ సాయికుమార్, సూపరింటెండెంట్ నళిని, సీనియర్ అసిస్టెంట్ నవీన్, ఆఅ మంగ్యా నాయక్, డీఏవో నాగరాజు, ఆంజనేయులు ఈ అవార్డులు అందుకున్నారు.

## దేశభక్తిని చాటుకున్న కృష్ణారెడ్డి





బూర్గంపాడు, ఆగస్టు 15 - ప్రభాతవార్త:
78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాగినేని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బిజ్జం కృష్ణారెడ్డి గొర్రె పొట్టేళ్లతో ఎద్దుల బడిపై మూడు రంగుల జాతీయ జెండాలను కట్టుకొని గ్రామ ప్రధాన వీధుల్లో జాతీయ సమైక్యతను చాటుతూ దేశభక్తి గీతాలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఎందరో దేశభక్తుల త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ ర్యాలీతో ఆయన తన దేశభక్తిని చాటుకున్నారు.

## పేదలకు దుప్పట్లు వితరణ

బూర్గంపాడు, ఆగస్టు 15 - ప్రభాతవార్త:



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మోరంపల్లి బంజర్ గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు, వృద్ధ మహిళలకు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ తరపున దుప్పట్లు వితరణ చేశారు. రెవరెండ్ సీహెచ్ జాన్సన్ చేతుల మీదుగా వీటిని అందించారు. నిరుపేద కటుంబాలకు పాస్టర్స్ ఫెలోషిప్ ద్వారా ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ట్రెజరర్ పాస్టర్ కల్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా జెండా పండుగ



బూర్గంపాడు, ఆగస్టు 15 - ప్రభాతవార్త:
బూర్గంపాడు మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఎంఆర్‌వో కార్యాలయంలో తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, మోరంపల్లి బంజర్ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో జములారెడ్డి, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్‌లో హెచ్‌సీ స్వామి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ప్రమీలా, ఏఎంసీ కార్యాలయంలో గ్రేడ్ త్రీ ఇంచార్జి దుగ్గిరాల నిర్మల, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం నాగార్జున, సారపాక పశువైద్యశాలలో బాలకృష్ణ, బూర్గంపాడు ప్రింట్‌మీడియా ప్రెస్‌క్లబ్‌లో పండుగ రాములు, మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఈవో జేవీడీ ప్రసాద్, రైతు వేదికలో మోరంపల్లి బంజర్ పంచాయతీ కార్యదర్శి భవాని, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలు జరిగాయి.

## ఎస్‌బీఐ ఆవరణలో జెండా పండుగ



బూర్గంపాడు, ఆగస్టు 15 - ప్రభాతవార్త:
బూర్గంపాడు మండల కేంద్రమైన సారపాక ఐటీసీ కాలనీ గేట్ ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఆవరణలో పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. ఎస్‌బీఐ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఆర్‌హెచ్‌వీ కృష్ణారావు పాల్గొనగని జాతీయ జెండాను ఎగురవేశారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో మువ్వన్నెల రెపరెపలు

ఖమ్మం, ఆగస్టు 15, ప్రభాతవార్త:




స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆనందోత్సవాలతో జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## వైరాలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వైరా, ఆగస్ట్15,ప్రభాతవార్త:
వైరా పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో 78వ స్వాతంత్ర్య వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. వైరా క్యాంపు కార్యాలయంలో



ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ప్రతిఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైరా మున్సిపాల్ కార్యాలయంలో చైర్మన్ సూతకాని జైపాల్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వైరా గాంధీచౌక్‌లో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఎమ్మార్వో కార్యాలయం ఎండివో కార్యాలయం గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రి ట్రెజరర్ ఆఫీస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, తెలుగుదేశం పార్టీ కార్యాలయం , వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో,వేద పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపాల్ కార్యాలయంలో గాంధీచౌక్‌లో, కమీషనర్ వేణు, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాజీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కౌన్సిలర్లు మాదినేని సునీత, బత్తుల గీత, దారెల్లి పవిత్రకుమారి, కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ, నూకల ప్రసాదరావు, నూకల వాసు, మిట్టపల్లి సత్యంబాబు, పెనుగొండ ఉపేందర్‌రావు, గద్దె నీరజ, పులి కృష్ణార్జున్‌రావు, మెప్మా సిబ్బంది, పుర ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## సారపాక ఏఈ ఉపేందర్‌కు ఉత్తమ సేవా అవార్డు

సారపాక, ఆగస్టు 15 - ప్రభాతవార్త:



78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్‌లో ఉన్న టీజీఎన్‌వీడీసీఎల్ కార్యాలయంలో ఉతనతమ సేవలకు గాను అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ నేపద్యంలో సారపాక ఉప కేంద్రంలో పనిచేస్తున్న ఏఈ ఉపేందర్ గోదావరి వరదల సమయంలోనూ, రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతర కృషి చేస్తూ పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్ని కాలనీల్లో లో ఓల్టేజీ సమస్యలను అధిగమించి సారపాక పరిసర ప్రాంత ప్రజలకు సేవలను అందించినందుకు గాను టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం జరిగింది.

# ప్రభుత్వ ఫలాలు చిట్ట చివరి లబ్దిదారునికి అందేలా అధికారులు కృషి చేయాలి

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలను చిట్టచివరి లబ్దిదారునికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. అధికారులు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# 53వ డివిజన్‌లో జెండా ఆవిష్కరణ

### ముఖ్య అతిధిగా పాల్గొన్న గల్లా సత్యనారాయణ

**కార్పొరేషన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 53వ డివిజన్‌లో ఖమ్మం జిల్లా బిజేపి అధికార ప్రతినిధి వెంకట నారాయణ యాదవ్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ధనియాకుల శ్రీలత ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదిన దేశంలోని అన్ని ప్రాంతాల్లో విదేశాల్లో, భారతీయులు జెండా ఎగురవేత వేడుకల్లో పాల్గొంటారు. దేశభక్తి గీతాలు పాడుకొని చిన్న పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. చిన్న పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మన గొప్ప దేశం గురించి దాని పౌరసత్వం గురించి వారు మాట్లాడటం విన్నప్పుడు మన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల చెప్పేది వారి మాటల్లో ప్రతిధ్వనిస్తుంది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారి కలలను మరియు రాబోయే సంవత్సరాల్లో దేశం తన పూర్తి వైభవాన్ని తిరిగి పొందేందుకు సాక్ష్యమిచ్చే వారి ఆకాంక్షలను బంధించే గొలుసులో మనం భాగమని అప్పుడు మనకు తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల నాగరాజు, మంద సరస్వతి, దొడ్డా అరుణ, ప్రణీతరావు, తడుపునూరి రవీందర్, ఉపేందర్, వీరు సుధాకర్, శేఖర్, వెంకట్, అనిత, శ్యామ్, శ్రీనివాస్, లక్ష్మయ్య, చోట రాంబాబు, నరేష్, వీరన్న, కృష్ణ, గోనల శివ, మల్లిఖార్జున్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిధిగా మేయర్ పునుకొల్లు నీరజ

**కార్పొరేషన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు అధికారులతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం గీతాలాపన చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా 25వ డివిజన్‌లో గాంధీపార్కులో గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి జాతీయ జెండా ఆవిష్కరణ చేసి గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో అన్నదానం

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ పురస్కరించుకొని ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ మరియు అనుసంధాన సంస్థ టిఈఓఎఫ్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటంలో ఎంతో శ్రమించి పోరాడి తమ జీవితాలను త్యాగం చేసినటువంటి మహానీయులకు నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఇండియన్ ఒలంపియాడ్ వారి ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడిమళ్ల రాజు, ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జులు, ఖమ్మం డిస్ట్రిక్ట్ ఇంచార్జులు, సిబ్బంది రెడ్ రోజ్ కంప్యూటర్స్ అధినేత అజీజ్‌బేగ్ పాల్గొన్నారు.



# యస్‌బిఐటి కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, విద్యావిభాగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

ఖమ్మం యస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జాతీయ జెండాను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి ఆవిష్కరించారు. అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవించే స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనుభవించటం అంటే మరింత బాధ్యతగా మెలగటమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ డా.జి.ధాత్రి కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత్ మాతాకి జై అంటూ సాగిన నినాదాలతో రెజొనెన్స్ స్కూల్ ప్రాంగణం మారు మ్రోగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15కు ముందు బ్రిటిష్ నిరంకుశ పాలనలో భారతవాని పేదరికం, అవిద్యతో అభివృద్ధి లేకుండా అనిగి మునిగి ఉంది. నాటి భారత స్వాతంత్ర్య సమరయోధుల అలుపెరగని పోరాటం వారి త్యాగాల వలన సిద్ధించిన స్వతంత్ర భారతదేశాన్ని ప్రపంచంలోనే ఉత్తమ దేశంగా ఎదగడానికి అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.







ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు



**ఖమ్మం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ మహానీయుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. నాటి నుండి ప్రజలందరూ సంపూర్ణమైన స్వేచ్ఛను కలిగి జీవిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి అసువులు బాసిన వారి త్యాగాలను చరిత్రలను భవిష్యత్తు తరాలకు తెలియజేయవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదే విధంగా సమ సమాజ స్థాపనకు జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు టిఎస్ చక్రవర్తి, గోవింద్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్‌రెడ్డి, వి.సంతోష్, శ్రీధర్, సతీష్, వి.వెంకటకృష్ణ, పానకాలరావు, రమేష్, రామకృష్ణ, పులిశ్రీను, రోజా, భారతి శ్రీదేవి, మందుల వెంకటేశ్వర్లు, అంతోటి శ్రీనివాస్, యాదగిరి, మురళి, నల్లమోతు శ్రీనివాస్, మోహన్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రవీందర్, వెంకటేశ్వర్లు, నగేష్, లింగయ్యచ, చిన్ని పాల్గొన్నారు.

# త్రివేణిలో అంబరానంటిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, విద్యావిభాగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

ఖమ్మంనగరంలోని త్రివేణి పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఖమ్మం నగరంలోని ప్రముఖ హృదయ వైద్య నిపుణులు డాక్టర్ సీతారాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు దేశం పట్ల భక్తితో ఎదగాలని అన్నారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు, సిబ్బందికి 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌజ్-1ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

**అశ్వాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త.**

భద్రాద్రికొత్తగూడెంల జిల్లాలోని భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి కొలువైవున్న జిల్లాలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ జిల్లా ఇంచార్జి శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం అశ్వాపురం మండలంలోని బిజికొత్తూరు సమీపంలోని పంప్‌హౌజ్-1ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో ఇరిగేషన్ శాఖ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ పాటిల్‌తో కలిసి స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. స్విచ్ ఆన్‌చేశాక ఎగిసిపడుతున్న గోదావరి జలాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఎందరో మహనీయుల పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చినరోజు సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌజ్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా వుందని బిజికొత్తూరు అంటే భీముడు పాదంమోపిన గ్రామమని, ఈ గ్రామంలో ప్రాజెక్టు ఎత్తిపోతల నిర్మాణం చేయడం రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఖమ్మం జిల్లా రైతుల కష్ట సుఖాలను దృష్టిలో పెట్టుకొని గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సీనియర్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ప్రాజెక్టు ప్రారంభించడం దీంట్లో జిల్లా మంత్రిగా తనను భాగస్వామిని చేయడం చాలా ఆనందంగావుందని, ఈ ప్రాజెక్టును ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం కింద పైకివచ్చే మూడులక్షలు కాకుండా కొత్త ఆయకట్టు కట్టడానికి మరో 10వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి మా ప్రభుత్వం సిద్దంగా వుందని అన్నారు. ఇప్టఇవరకు 8వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఉమ్మడిఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారెంటీలను మా ప్రభుత్వం అమలు చేస్తున్నామని, రైతుల రెండులక్షల రుణమాఫీ నేడు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. దేశచరిత్రలో 30కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు రైతులకు పేరుపేరునా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీఓ దామోదర్‌రావు ఇరిగేషన్ డిఇ మస్తాన్‌రావు అశ్వాపురం తహశీల్దార్ స్వర్ణ మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి పినపాక తహశీల్దార్ సూర్యనారాయణ ఇరిగేషన్ శాక ఎఈలు డిఈలు పాల్గొన్నారు.





# జీవీ మాల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

## సీనియర్ టైలర్‌కు ఘన సన్మానం





**చుంచుపల్లి, ఆగస్టు 15 - ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రముఖ వస్త్ర దుకాణమైన జీవీమాల్‌లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సెలవుదినం కావడం, అదే విధంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఉండటంతో మహిళలు అధిక సంఖ్యలో జీవీమాల్‌కు రావడంతో సందడి వాతావరణం నెలకొంది. జీవీమాల్‌లో పనిచేసే సిబ్బంది, కొనుగోలు దారులు అందరూ ఈ జెండా పండుగలో పాల్గొనడంతో కన్నుల పండుగగా కనిపించింది. జీవీమాల్‌లో పనిచేస్తున్న సీనియర్ టైలర్ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరింపజేశారు. అనంతరం యాజమాన్యం తరపున సదరు వ్యక్తిని ఘనంగా సన్మానించారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి జెండా ఆవిష్కరణ

**ఖమ్మం లీగల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

ఖమ్మం కోర్టు ప్రాంగణంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని, రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. పరస్పర సహకారంతో ముందుకు సాగాలన్నారు. ఆగస్టు 15 సందర్భంగా న్యాయవాదులకు, న్యాయశాఖ ఉద్యోగులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు న్యాయమూర్తి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.ఉమాదేవి, వెంపటి అపర్ణ, ఎం,అర్చన, డి.రాంప్రసాద్‌రావు, కె.వి.చంద్రశేఖర్‌రావు, ఎం.కల్పన, కాసరగడ్డ దీప, బిక్కం రజని, ఏపూరి బిందుప్రియ, రాళ్ళబండి శాంతిలత, వినుకొండ మాధవి, న్యాయమూర్తులతో పాటు బార్ అసోసియేషన్ నేరళ్ళ శ్రీనివాసరావు, కార్యదర్శి చింతనిప్పు వెంకట్, కార్యవర్గంతో పాటు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# దేశపురోభివృద్ధిలో భాగస్వామ్యమవ్వాలి : సీఎండీ బలరామ్

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా దేశ స్వాతంత్ర్య వేడుకలు
## మార్కెట్లో పోటీని తట్టుకునేలా సంస్థ బలోపేతమవ్వాలి
## 72మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యం
## త్వరలో నాలుగు నూతన ప్రాజెక్టులు ప్రారంభం
## త్వరలో నైనీలో ఉత్పత్తి పనులు ప్రారంభమవుతాయి

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు15 - ప్రభాతవార్త:**

దేశ స్వాతంత్ర్య సముపార్జనలో మహనీయులు, ప్రజలు చాటిన స్ఫూర్తితో దేశప్రగతి మరింతగా పురోగమించేలా సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి సీఎండీ బలరామ్ అన్నారు. గురువారం కొత్తగూడెం ప్రకాశం మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎండీ జాతీయజెండాను ఎగురవేశారు. ఎస్అండ్‌పీసీ పరేడ్‌ను వీక్షించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిలో ప్రతిభను చాటిన 11ఏరియాలకు చెందిన 12మంది ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా సన్మానించారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. జీఎం (పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సీ సామ్యూల్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ పీపీ జి.వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ ఈఅండ్‌ఎం డి.సత్యనారాయణ రావు, గుర్తింపుసంఘ(ఏఐటియుసీ) ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం డిప్యూటి జనరల్ సెక్రటరి త్యాగరాజన్, సింగరేణి సీఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మిపతిగౌడ్, కార్పొరేట్ పరిధిలోని పలు విభాగాల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల విభాగాధిపతులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- సింగరేణి ప్రధాన కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ పా అండ్ ఆపరేషన్స్ ఎన్‌వీకే.శ్రీనివాస్, ప్రాజెక్టు ప్లానింగ్ కార్యాలయంలో జి.వెంకటేశ్వరరెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. సింగరేణి కార్పొరేట్‌లోని అన్ని విభాగాలు, సింగరేణి ప్రధానాసుపత్రిలో జాతీయజెండాను ఎగురవేశారు.

- స్వాతంత్ర్య వేడుకలను ఉద్దేశించి సీఎండీ బలరామ్ మాట్లాడుతు దేశంలోని పరిశ్రమలు స్వయం సమృద్ధిని సాధించే దిశగా కృషి చేస్తున్నాయన్నారు. దేశ విద్యుత్ అవసరాలకు సాలినా 1000 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి సాధిస్తున్నా, పెరుగుతున్న విస్తృత అవసరాలతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు నిల్వలు సరిపోక ఇతర దేశాల నుంచి బొగ్గును దిగుమతి అవుతుందన్నారు. ఈ దిగుమతులు పూర్తిగా తగ్గించి దేశంలోని బొగ్గు నిల్వలతో స్వయం సమృద్ధిని సాధించాలని ప్రభుత్వాలు దిశానిర్దేశ్యం చేస్తున్నాయన్నారు. గతేడాది లక్ష్యాల మేరకు కోల్ ఇండియా 997మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసిందని, సింగరేణి 70మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించిందన్నారు. ఈ యేడాది 72మిలియన్ టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా సంస్థ నిర్ణయించుకుందన్నారు. జూన్, జూలై నెలల్లో కురిసిన వర్షాల కారణంగా ఉత్పత్తి లక్ష్యాలు 94శాతం మేర సాధించగలిగామని, రానున్న రోజుల్లో ప్రత్యేక ప్రణాళికను రూపొందించి నెలవారిగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించాల్సిన అవశ్యకతను గుర్తించాలన్నారు.

పెరుగుతున్న బొగ్గు అవసరాలతో మార్కెట్‌లో పోటీ తీవ్రతరమవుతుందనే విషయాన్ని ప్రతి సింగరేణీయుడు గుర్తించి పరిస్థితులకు అనుగుణంగా లక్ష్యాలను సాధించాలన్నారు. నష్టాల్లో ఉన్న సమయంలో సంస్థను తిరిగి లాభాల బాట పట్టించిన అనుభవం ఉన్న కార్మికులు పోటీ మార్కెట్లో సంస్థను దీటుగా నిలుపుతారనే నమ్మకం అందరిలో ఉందన్నారు. పనివిధానాన్ని సమీక్షించుకుంటూ ఎనిమిదిగంటల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారీ యంత్రపరికరాలను వందశాతం వినియోగించాల్సిన అవసరం ఉందని, ఉత్పాదకత పనిగంటలు 13, 14గంటల నుంచి 18గంటలకు పెంచితేనే ఉత్పత్తి ఖర్చులు తగ్గి లాభదాయకంగా గనులు నడిపించగలమన్నారు. దీనికి క్రమశిక్షణ, అంకితభావనతో పనిచేయాల్సిన అవసరం ఉందని, మస్టర్లు పడి వెళ్లిపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం, తరచూ గైర్హాజరయ్యే వారిపట్ల సంస్థ కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. సంస్థ సుదీర్ఘ భవిష్యత్తు రీత్యా సంస్కరణలు అవసరమని గుర్తించి, స్వీయనియంత్రణతో సహకరించాలన్నారు.

ఈ యేడాది నాలుగు ప్రాజెక్టుల ప్రారంభించడానికి ప్రయత్నాలు వేగవంతమయ్యాయన్నారు. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బ్లాక్‌కు సంబంధించి అనుమతులు లభించాయని, బ్లాక్ పరిధిలోని భూమిని అప్పగించడానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒడిశా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారని, కేంద్ర బొగ్గుశాఖ మంత్రి కిషన్‌రెడ్డి సింగరేణీకి సహకారం అందించాలని ముఖ్యమంత్రిని కొరారన్నారు. వచ్చే మూడునెలల్లో నైనీ బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించడానికి కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లెందులోని రొంపేడు ఓసీ, బెల్లంపల్లిలో గోలేటి ఓసీలు ఈ యేడాది ప్రారంభమవుతాయన్నారు. సింగరేణి ప్రాంతంలోని బొగ్గు బ్లాకులను సంస్థకు అప్పగించాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేశామన్నారు. రానున్న ఐదేళ్లలో పది ప్రాజెక్టులు లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. సోలార్ పవర్‌ను 1000మెగావాట్లను సాధించాలని, మణుగూరు పగిడేరు వద్ద 120మెగావాట్ల జియోథర్మల్ పవర్‌ప్లాంటు, జీకేఓసీ ఇల్లెందులో పంప్డ్ స్టోరేజ్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు వంటి ప్రణాళిలు వేగవంతం చేస్తామన్నారు. విదేశాల్లో బొగ్గు ఉత్పత్తి అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు.

బొగ్గు ఉత్పత్తిలో రక్షణకు ప్రథమ ప్రాధ్యానం ఇవ్వాలని పదేపదే సూచిస్తున్నా నిర్లక్ష్యాలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఉత్పత్తిని సాధించేలా సమిష్టి కృషి చేయాలన్నారు. స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి రామగుండం, శ్రీరాంపూర్ ఏరియాల్లో నిధులను మంజూరీ చేసి, పనులను ప్రారంభించామన్నారు. మెరుగైన వైద్యసేవలకు అన్ని ఏరియా ఆస్పత్రులకు ఆధునిక వైద్యపరికరాలు, వైద్యులను సమకూర్చుతున్నామన్నారు. కొత్తగూడెం, శ్రీరాంపూర్ ఏరియాల్లో ఈఎస్ఐ ఆస్పత్రుల ఏర్పాటుకు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. సింగరేణీ పాఠశాలల్లో సీబీఎస్ఈ తరహా బోదనకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సింగరేణి ఆధారిత ప్రాంతాల్లోని యువతలో వృత్తి నైపుణ్యాలను పెంచడానికి కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా మందమర్రి ఏరియాలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశామని త్వరలో భూపాలపల్లి, కొత్తగూడెం ఏరియాలో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. సింగరేణి సేవాసమితితో ఆసక్తికలిగిన వారికి ఉచితంగా ఉపాధి శిక్షణను అందిస్తున్నామన్నారు. సంస్థలో 600 ఉద్యోగఖాళీలకు 58వేల మందికి కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలను అక్రమాలు, అపోహలకు తావులేకుండా నిర్వహించామన్నారు. రానున్న రోజుల్లో ఈ తరహాలో పరీక్షలను నిర్వహించి అర్హులైన వారికి ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. ప్రమాదాల సమయంలో బాదిత కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో మాట్లాడి శాలరీ ఖాతా ఉన్న కార్మికులకు రూ.కోటి బీమా సౌకర్యాన్ని అమలు చేస్తున్నామని, హెచ్‌డీఎఫ్‌సీ శాలరీ ఖాతాతో 24వేల మంది ఒప్పంద కార్మికులకు రూ.30లక్షల ప్రమాద బీమాను కల్పిస్తున్నామన్నారు. సంస్థ 13దశాబ్దాలుగా దేశసేవలో కృషి చేస్తుందన్నారు. సంస్థ ఉద్యోగులు, కుటుంబాలకు, విస్తరించిన ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని పాటుపడుతుందన్నారు. మరింత సుదీర్ఘకాలం సేవలు అందించడానికి సింగరేణీయున్లు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



